నమస్తే తెలంగాణ

రంగారెడ్డి

వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 14°

గురువారం 4, జనవరి 2018 ntnews.com ntrangareddy.com పేజీలు : 16



16

మొయినాబాద్ మండలంలోని నజీబ్‌నగర్ కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు

అటు కామినేని..
ఇటు మైండ్‌స్పేస్

జూన్‌లోగా రెండు ఫ్లైఓవర్లను పూర్తి చేస్తాం

సెప్టెంబర్‌లోగా ఎల్బీ నగర్ ఫ్లైఓవర్ కూడా..

అయ్యప్ప అండర్ పాస్ ప్రారంభంలో ఎస్‌ఆర్‌డీపీ ప్రణాళికను స్పష్టం చేసిన మంత్రి కేటీఆర్





అండర్‌పాస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు నాయిని, కేటీఆర్, మహేందర్‌రెడ్డి, నగర మేయర్ రామ్మోహన్, ఎమ్మెల్యే గాంధీ తదితరులు

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎస్‌ఆర్‌డీపీ పనుల్లో మొదటి ప్రాజెక్టు అయ్యప్ప సొసైటీ అండర్‌పాస్‌ను మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్, మహేందర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ పథకం లక్ష్యాలను మంత్రి కేటీఆర్ వివరించారు. వచ్చే రెండేళ్లలో 22 చోట్ల పనులు, ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు పూర్తిచేసి ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఆరేండ్లలో హైదరాబాద్‌ను విశ్వనగరస్థాయికి తీసుకెళ్తామని ప్రకటించారు. మొదటి దశలో రూ.3200కోట్లతో 19చోట్ల పనులు ప్రారంభించగా, అయ్యప్ప సొసైటీ అండర్‌పాస్‌ను గడువుకు ముందే పూర్తి చేశామన్నారు. వీటితోపాటు నగరంలో మరిన్నిచోట్ల స్కైవేలు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.

- సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

మధ్య పేజీల్లో...

'కస్తూర్బా'లో కళాశాలలు

బాలికా విద్య ప్రోత్సాహానికి సర్కారు నిర్ణయం

పది తర్వాత చదువుకు దూరమవుతున్న విద్యార్థినులు

ప్రభుత్వ సర్వేలో వెలుగు చూసిన వైనం

రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదన

జూనియర్ కళాశాలల ఏర్పాటుకు కసరత్తు

జిల్లాలో 18 పాఠశాలల్లో 705మంది పదో తరగతి విద్యార్థులు

కస్తూర్బా పాఠశాలలు అప్‌గ్రేడ్ కానున్నాయి. నిరుపేద విద్యార్థినులు కుటుంబ, ఆర్థిక పరిస్థితుల కారణంగా పదో తరగతి కాగానే విద్యకు స్వస్తి చెప్తున్నట్లు ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సర్వేలో వెలుగుచూసింది. దీంతో బాలికలు అర్థాంతరంగా చదువు మానేయకుండా ఉన్నత విద్య అభ్యసించేలా కస్తూర్బా పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించింది. దీనిపై కసరత్తు చేయాలని అధికారులను ఆదేశించిన ప్రభుత్వం వచ్చే ఏడాది నుంచి ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నది. కస్తూర్బా పాఠశాలల్లో తల్లిదండ్రులు లేనివారు, సింగిల్ పేరెంట్ ఉన్నవారి పిల్లలు చదువుతున్నారు. ఆ పిల్లలు కూడా అందరి మాదిరిగానే ఉన్నత చదువులు చదువాలనే ఆలోచనతో ప్రభుత్వం ఆయా పాఠశాలల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని భావిస్తుండడం శుభపరిణామం.

– మొయినాబాద్

కలెక్టర్ రఘునందన్‌రావుకు కార్యదర్శిగా ఉద్యోగోన్నతి

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



(రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ) జిల్లా కలెక్టర్ ఎం.రఘునందన్‌రావు ప్రభుత్వ కార్యదర్శిగా ఉద్యోగోన్నతి పొందారు. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2002 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రఘునందన్‌రావు రెండున్నరేళ్లుగా జిల్లా కలెక్టర్‌గా

మిగతా 11లో...

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



ఆమనగల్లు : సావిత్రి బాయి పూలే జయంతిని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాలు, పాఠశాలల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. స్వేరోస్ ఆమనగల్లు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆమనగల్లు ప్రాథమిక పాఠశాలలో సావిత్రి పూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యమిది.



3

సంక్రాంతికి 3262 బస్సులు

టీఎస్ ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు

మహిళల అభివృద్ధే దేశాభివృద్ధి

★ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



కౌషల్ మేళా, జాబ్‌మేళా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌టౌన్: మహిళలు అన్ని రంగాల్లో రాణించి అభివృద్ధి సాధించాలని, మహిళల అభివృద్ధే దేశాభివృద్ధని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని శివదత్తా గార్డెన్‌లో బుధవారం షాద్‌నగర్‌లో కొనసాగుతున్న ప్రధానమంత్రి కౌషల్ వికాస్ యోజన సొసైటీ ట్రెనింగ్ ఫర్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్(స్టెప్) ఆధ్వర్యంలో నిర్వహించిన కౌషల్ మేళా, జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదన్నారు. మహిళలు ఉన్నత చదువులు చదివి అభివృద్ధి సాధిస్తేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. మహిళ చదువుతోనే సమాజం బాగుపడుతుందనే విషయాన్ని ప్రతిఒక్కరూ గ్రహించాలన్నారు. పేదల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పుట్టిన బిడ్డ క్షేమంగా ఉండాలని కేసీఆర్ కిట్, మగపిల్లవాడు పుడితే రూ.12వేలు, ఆడపిల్ల పుడితే రూ.13వేలు, పేద మహిళలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా రూ.75వేలను ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. మహిళలు బిందె పట్టుకుని బయటకు పోకుండా ప్రతీ ఇంటికి కృష్ణా వాటర్ అందించాలనే మిషన్ భగీరథ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలను అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదన్నారు. సావిత్రీబాయిపూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. స్టెప్ సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను రానున్న రోజుల్లో మరిన్ని నిర్వహించాలని సూచించారు. స్టెప్ ఆధ్వర్యంలో మహిళలకు 2నెలల పాటు టైలరింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, కాల్ సెంటర్, రిటైల్, హోటల్ మేనేజ్‌మెంట్ వంటి వాటిపై శిక్షణ ఇచ్చినట్లు స్టెప్ డైరెక్టర్ రాంచందర్ తెలిపారు. అనంతరం ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బాబయ్య, మున్సిపల్ కమిషన్ శరత్‌చంద్ర, నాయకులు నటరాజ్, సూర్యప్రకాష్, చింటూ, శంకర్, సురేందర్, పాండురంగం పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

★ ఎంపీడీఓ యాదయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ యాదయ్య

కొందుర్గు: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎంపీడీఓ యాదయ్య అన్నారు. బుధవారం కొందుర్గులోని ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయంలో నిర్వహించిన క్షేత్ర సహాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కొందుర్గు, జిల్లెడ్‌చౌదరిగూడ మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలన్నారు. గ్రామాల్లో ఇదివరకు చేసిన పనులకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ఉండాల్సిన రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో జాబ్‌కార్డు వున్న ప్రతీ ఒక్కరికి పనులు కల్పించాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి, గ్రామంలో డంపింగ్‌యార్డులు తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో ఇదివరకు వున్న ఉపాధి హామీ కూలీల గ్రూపులలో మార్పులు చేర్పులు త్వరితగతిన చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిఒక్కరూ పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ నర్సింగరావు, పంచాయతీ కార్యదర్శులు పండరినాథ్, నర్సింహులు, టీఏలు ఖదీర్, రాజశేఖర్, వినోద్ ఉన్నారు.

మహిళలకు ఆదర్శం సావిత్రిబాయి పూలే

★ ఘనంగా సావిత్రిబాయి జయంతి

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహిళలకు ఆదర్శప్రాయురాలు, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం షాద్‌నగర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గ్రేడ్-1శాఖ గ్రంథాలయం ఆవరణలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పి.లక్ష్మీనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్ నాయకులు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి యావత్ ప్రపంచ దేశాల మహిళలకే ఆదర్శనీయమని, మహిళలను చైతన్యం చేసేందుకు ఆమె తన జీవితాన్ని త్యాగం చేసిందని కొనియాడారు. షాద్‌నగర్‌లో తెలంగాణ జాగృతి పట్టణ అధ్యక్షుడు దొంతుల సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. సావిత్రిబాయి చేసిన మహిళా చైతన్య ఉద్యమం దేశంలోని మహిళలను చదువువైపు మళ్లించిందని అన్నారు. పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సావిత్రి చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు నివాళులర్పించి, ఆమె సేవలను కొనియాడారు. పట్టణంలోని ఎమ్మార్పీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన



షాద్‌నగర్: గ్రంథాలయ ఆవరణలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, టీఆర్‌ఎస్ నాయకులు

సావిత్రిబాయి విగ్రహాన్ని మహిళా ఉపాధ్యాయులు, మహిళా ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మన్న ఆధ్వర్యంలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం జనార్దన్ ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. సావిత్రిబాయి జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపన్యాసాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శంకర్, నర్సింహ, యాదయ్య, రాంచంద్రయ్య, రాజు, మనోహర్‌రాజు, రవూఫ్, జంగరాజు, గ్రంథాలయ అధికారి మునేశ్వర్‌రావు, అధ్యాపకులు తులసి, శివభాస్కర్, రాజశేఖర్‌రెడ్డి, ప్రశాంత్, తారశంకర్, సుధారాణి, దత్తుసింగ్, చంద్రశేఖర్, సంతోష్‌కుమార్, సుధాకర్, మాధవి, నర్సింహులు, శోభ, ఆకాష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు రాములుగౌడ్, రాజుగౌడ్, గిరి, మంగ మధు, మహేష్, ఆశోక్ యాదవ్, ఈశ్వర్, ప్రశాంత్ పాల్గొన్నారు .

కొందుర్గు, జిల్లెడ్‌చౌదరిగూడ మండలాల్లో...

కొందుర్గు: కొందుర్గులోని మహిళా సమాఖ్య భవనంలో ఉపాధ్యాయులు, కొందుర్గు మండల ముఖ్య కూడలి, ముట్పూర్ ప్రాథమిక పాఠశాల, రేగడిచిల్కమర్రి ప్రాథమిక పాఠశాల, పెద్ద ఎల్కిచర్ల, జిల్లెడ్‌చౌదరిగూడలో కాంగ్రెస్ నాయకులు సావిత్రిబాయి జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కొందుర్గు మహిళ సమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీలరాణి పాల్గొని మాట్లాడుతూ... దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి చరిత్రలో నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యాదయ్య, ఎంఈఓ కిష్టారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కొందుర్గు ముఖ్య కూడలిలో..

నందిగామలో...

కొత్తూరు: నందిగామలో టీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ వైస్ చైర్మన్ జిల్లెల వెంకటరెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల అభ్యున్నతికి, మహిళల హక్కుల కోసం సావిత్రిబాయిపూలే ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, ఉపసర్పంచ్ గణేష్, ఎంపీటీసీ సిరివేణి, వార్డు సభ్యుడు ఈశ్వర్, టీఆర్‌ఎస్ మండల కార్యదర్శి జంగయ్య, నాయకులు సతీష్, పెంటయ్య, కుమార్, టీఆర్‌ఎస్వీ నాయకుడు నర్సింహ, ఠాగూర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



కొత్తూరు: నివాళులర్పిస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి

వీహెచ్‌పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక

కేశంపేట: లేమామిడి వికలాంగుల హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు మైసయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బోయిని చెన్నయ్య, ఉపాధ్యక్షుడిగా టి.చెన్నయ్య, కార్యదర్శిగా రమేష్, కోశాధికారిగా గుత్తి ప్రకాష్, కోశాధికారిగా జంగయ్యను ఎన్నుకున్నారు. కాకునూరు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సొంటె ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా వెంకటేష్, సభ్యులుగా రాంచంద్రయ్య, శ్రీరాములు, బాలస్వామి, రఘురామ్, రమేష్, భీష్మాచారిని ఎన్నుకున్నారు.

కొత్తూరు: నందిగామ మండలం పిట్టలగూడ గ్రామంలో వీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి గొలుసుల మల్లేష్ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా జి.యాదయ్య, కార్యదర్శిగా సాయిలు, కోశాధికారిగా జి.శ్రీనును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దివ్యాంగులకు పింఛన్‌ను అతి తక్కువగా ఇచ్చేదని, టీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.1500 ఇస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు శివ, ఉపాధ్యక్షుడు రాములు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఐక్యంగా ఉండాలి

షాద్‌నగర్‌టౌన్: దివ్యాంగులంతా ఐక్యంగా ఉంటూ తమ హక్కులు సాధించుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మల్లేష్ అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండల కిషన్‌నగర్ గ్రామంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా మురళి, కార్యదర్శిగా రామకృష్ణ, కోశాధికారిగా శంకరయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి డివిజన్ అధ్యక్షుడు శివ, సభ్యులు నర్సింహులు, మల్లయ్య, సత్యమ్మ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ



దివ్యాంగులతో ఫిజియోథెరపీ చేయిస్తున్న వైద్యుడు శంకర్‌నాయక్

కేశంపేట: కేశంపేట దివ్యాంగుల పునరావాస కేంద్రంలో బుధవారం మనోప్రగతి కార్యక్రమంలో భాగంగా ఫిజియోథెరపీ వైద్యుడు శంకర్‌నాయక్ దివ్యాంగులకుచికిత్సలు నిర్వహించారు. ఫిజియోథెరపీపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఇంటి వద్ద పిల్లలకు ప్రతిరోజూ చేయించాలని సూచించారు. కార్యక్రమంలో దివ్యాంగుల ప్రత్యేక ఎడ్యుకేటర్లు కవిత, సురక్షిత, ఏపీఎం భగవంతు, సీసీలు నర్సింహ, సీఆర్పీ మంజుల, వసంత, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కొత్తూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో టీపీయూఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ కృష్ణయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మ

మత్స్యకారుల మహాగర్జనను విజయవంతం చేయాలి

కొత్తూరు: ముదిరాజ్‌లంతా ఏకమై తమ హక్కుల సాధనకు పాటుపడాలని చేగూరు సర్పంచ్ మామిళ్ల పాండయ్య ముదిరాజ్ అన్నారు. నందిగామ మండలం చేగూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం చేగూరు గ్రామాధ్యక్షుడు మంకాల శ్రీశైలం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మత్స్యకారుల మహా గర్జన వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పాండయ్య ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ విఠల్ ముదిరాజ్ హాజరై వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 5న శంషాబాద్‌లోని ఆర్‌బీ నగర్ గ్రౌండ్‌లో నిర్వహించే మత్స్యకార మహాసభకు ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బాలరాజు, నవీన్, కృష్ణయ్య, నర్సింహ, రాజు, రవి, శ్రీను, రాజశేఖర్, అంజయ్య పాల్గొన్నారు.

'అందరికీ అండగా ప్రభుత్వం'

కొత్తూరు: టీఆర్‌ఎస్ ప్రభుత్వం అందరికీ అండగా నిలబడుతున్నదని మేకగూడ ఎంపీటీసీ, టీఆర్‌ఎస్ నందిగామ మండలాధ్యక్షుడు నోముల పద్మారెడ్డి అన్నారు. నందిగామ మండలం మేకగూడ గ్రామానికి చెందిన పులిమామిడి రాఘవేందర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.20వేల చెక్కును ఎంపీటీసీ పద్మారెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అహర్నిశలు పాటుపడుతున్నట్లు, బంగారు తెలంగాణ సాధించటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహముదిరాజ్, కృష్ణ, నజీర్, మోహన్, బాల్‌రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.



రాఘవేందర్‌కు చెక్కును అందజేస్తున్న టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పద్మారెడ్డి

పరీక్షల వేళ ఆందోళన వద్దు

- సబ్జెక్ట్‌పై పట్టు సాధిస్తే ర్యాంకుల పంటే
- ఒత్తిడికి గురికావద్దు.. ఏకాగ్రత చాలు
- గ్రూప్ స్టడీస్‌తో మంచి ఫలితాలు సాధించవచ్చంటున్న నిపుణులు



ఇబ్రహీంపట్నంరూరల్: వార్షిక పరీక్షల షెడ్యూల్ ఇప్పటికే విడుదలైంది. విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించేవి పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు.. దీంతో పాఠశాలలు, కళాశాలల్లో హడావిడి మొదలైంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు. స్లిప్‌టెస్ట్‌లతో విద్యార్థులను ఒకటే రుద్దడం మొదలుపెట్టారు. అన్నింటినీ మించి తల్లిదండ్రులకు మరింత ఒత్తిడి పెంచింది. ఫిబ్రవరి 28నుంచి మార్చి 19వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 15నుంచి 31వరకు పదోతరగతి పరీక్షలు జరుగనున్నాయి. దీంతో అందరి దృష్టి పరీక్షల వైపు మళ్లింది.

పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో ఈ సంవత్సరం ఉత్మ ఫలితాలు సాధించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. సిలబస్ దాదాపుగా పూర్తికావచ్చింది. పూర్తయిన వెంటనే మళ్లీ పునశ్చరణ తరగతులు, స్లిప్‌టెస్ట్‌ల నిర్వహణ చేయడానికి సన్నద్ధమవుతురన్నారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్ర 7గంటల వరకు బోధన కొనసాగిస్తున్నారు. దీంతో విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతుంది. ఉత్తమ ఫలితాలు సాధించాలంటే ఈ మాత్రం చదువులు కొనసాగించాల్సిందేనని భావనతో ముందుకెళ్తున్నారు. పరీక్షల్లో ప్రతిభను చూపాలనే తపన విద్యార్థుల్లో ఉండాలి. చదువుతున్న సబ్జెక్టుపై పూర్తిస్థాయి పట్టుసాధించాలి. ప్రాథమిక అంశాలపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించినట్లయితే విద్యార్థులు ఎక్కువగా ఒత్తిడికి గురికారని నిపుణులు అంటున్నారు. ఆందోళన చెందకుండా విషయాలపై పట్టు సాధించేందుకు ఏకాగ్రతతో చదువుపై దృష్టి సారించాలి. ఇందుకోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహించాలి. మేమున్నామనే భరోసా విద్యార్తులకు అందించాలి. అప్పుడే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించగలుగుతారని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులు బాగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నారు.

పాటించాల్సిన విషయాలు

- ప్రతిరోజూ చదువుకు పదిగంటలు, నిద్రకు ఏడుగంటల సమయం కేటాయించుకోవాలి.
- వేకువజామున 5-7గంటల మధ్య చదివిన పాఠ్యాంశాలు మామూలు సమయంలో 10గంటలు చదివిన దానితో సమానం.
- ఇప్పటివరకు చదివిన పాఠ్యాంశాలను పునశ్చరణ చేసుకోవాలి.
- పదో తరగతి విద్యార్థులు అధిక మార్కులు సాధించేందుకు ఆబ్జెక్టివ్ ప్రశ్నలు కూడా చాలా ముఖ్యమైనవి.
- పరీక్షలకు ముందు నిర్వహించే ప్రీఫైనల్ పరీక్షలను తప్పనిసరిగా రాయాలి. ఫైనల్ పరీక్షలకు ఇవి ప్రయోజనం చేస్తాయి.
- సాధ్యమైనంత వరకు సెల్‌ఫోన్, టీవీలకు విద్యార్థులను దూరంగా ఉండడం మంచిది.
- ఉపాధ్యాయులు చెప్పిన విషయాలు అర్థంకాకుంటే మళ్లీ అడిగి తెలుసుకోవాలి.
- లక్ష్యాన్ని సాధించుకోవాలనే తపన ప్రతి విద్యార్థిలో ఉండాలి. అప్పుడే లక్ష్యం సాధ్యమవుతుంది.
- విద్యార్థులపై తల్లిదండ్రులు జాగ్రత్త వహించి ధైర్యం చెప్పి వారిని ఉత్తేజ పర్చాలి.
- గత పరీక్షల నుంచి వస్తున్న ప్రశ్నలను పరిశీలించి వాటికి తగినట్లుగా చదువుకోవాలి.
- ప్రణాళికాబద్ధంగా చదువుతోపాటు గ్రూప్‌స్టడీస్ చేయాలి.
- ర్యాంకులు సాధించాలనే ద్యాసలో పిల్లలు నిద్రకు ఆహారానికి దూరం కాకుండా జాగ్రత్త తీసుకోవాలి.
- విద్యార్థుల మానసిక స్థితిని ఉపాధ్యాయులు అంచనా వేసి అందుకనుగుణంగా పాఠ్యాంశాలను బోధించాలి.
- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి తరగతులను నిర్వహించాలి.

పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం



మండలంలోని అన్ని పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకు ఇప్పటికే ప్రత్యేక తరగతులను ప్రారంభించాం. ఆయా పాఠశాలల్లో ఉదయం. సాయంత్రం వేళల్లో తరగతులు కొనసాగుతున్నాయి. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా సబ్జెక్టుల వారీగా బోధిస్తున్నారు. వందశాతం ఉత్తీర్ణత, మంచి గ్రేడ్‌లు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నాం.

- వెంకట్‌రెడ్డి, ఎంఈఓ, ఇబ్రహీంపట్నం

సంక్రాంతికి 3262 బస్సులు

- రాష్ట్రంతోపాటు ఏపీలోని అన్ని ప్రాంతాలకూ అదనపు సర్వీసులు
- టీఎస్‌ఆర్టీసీ రంగారెడ్డి ఆర్‌ఎం యాదగిరి

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: సంక్రాంతి పండుగకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విస్తృత ఏర్పాట్లు చేసింది. పండుగకు నగరవాసులు పల్లెలకు వెళ్లేందుకు 3262 అదనపు బస్సులను ఏర్పాటు చేసింది. తెలంగాణలోని అన్ని ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యప్రాంతాలకు నగరం నుంచి రెగ్యులర్ సర్వీస్‌లతో పాటు అదనపు సర్వీసులను నడుపనుంది. నగరంలోని ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టేషన్లతోపాటు జంటనగరాల్లోని శివారు ప్రాంతాలు, ముఖ్య కేంద్రాల నుంచి పండుగ వేళలో బస్సులను ఆపరేట్ చేసేందుకు నిర్ణయించింది. సీబీఎస్, ఉప్పల్ క్రాస్‌రోడ్డు, ఎల్బీనగర్, లింగంపల్లి, చందానగర్, ఇసీఐయల్, కేబీహెచ్‌బీ, ఎస్సార్‌నగర్, అమీర్‌పేట, టెలిఫోన్‌భవన్ ప్రాంతాలతోపాటు ఆధీకృత టికెట్ బుకింగ్ ఏజెంట్ల వద్ద నుంచి కూడా ప్రత్యేక బస్సులు నడుపేందుకు ఏర్పాట్లు చేశారు. పండుగ కోసం నడిపే అదనపు బస్సులు జనవరి 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. ఈ విషయాలను ఎంజీబీఎస్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఇతర అధికారులతో కలిసి రంగారెడ్డి రీజియన్ ఆర్‌ఎం ఈ. యాదగిరి వెల్లడించారు. 10న 487 బస్సులు,11న 840, 12న 1265, 13న 643 బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. అదనపు బస్సల కోసం అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు.

ఆపరేటింగ్ పాయింట్లు

జూబ్లీబస్ స్టేషన్, పికెట్ నుంచి.. కరీంనగర్,నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల వైపు వెళ్లే బస్సులు నడుస్తాయి.

సీబీఎస్ హేంగర్ నుంచి.. కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, ఒంగోలు, మాచెర్ల, నెల్లూరు వైపు

ఉప్పల్ క్రాస్ రోడ్డు, ఉప్పల్ బస్‌స్టేషన్ నుంచి.. యాదగిరిగుట్ట, వరంగల్ వైపు

దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టేషన్ నుంచి..మిర్యాలగూడ, నల్గొండ, కొదాడ, సూర్యపేట

తెలంగాణ, ఏపీ ప్రాంతాల వివరాలు ఇవే

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, విజయనగరం, తెనాలి, గుంటూరు, గుడివాడ,రాజమండ్రి, కాకినాడ, రాజోలు, పోలవరం, మచిలీపట్నం, ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు, విశాఖపట్నం, శ్రీకాకుళం, భీమవరం, నర్సాపురం, కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, ఉదయగిరి, కనిగిరి, కందుకూరు,పామూరు తదితర ప్రాంతాలకు నగరం నుంచి బస్సులు నడిపిస్తారు.

ఆపరేటింగ్ పాయింట్లు	రాష్ట్రంలోని ప్రాంతాలకు	ఏపీ రాష్ట్రంలోని ప్రాంతాలకు
ఎంజీబీఎస్	446	566
జేబీఎస్	664	—
సీబీఎస్	-	140
కేపీహెచ్‌బీ	49	312
ఉప్పల్ క్రాస్‌రోడ్డు	—-	369
ఎల్బీనగర్	382	334
మొత్తం	1910	1352

కడ్తాల్‌లో ఘనంగా అయ్యప్ప పడిపూజ

- హాజరైన నేతలు, ప్రముఖులు



పూజలో పాల్గొన్న మాజీ హోంమంత్రి సబితారెడ్డి

కడ్తాల్: మండల కేంద్రం బుధవారం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. స్థానిక శివాలయంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ కనుల పండువగా సాగింది. గురుస్వాములు చందర్‌మోహన్ నాయర్, భీముడు ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన గుడూరు లక్ష్మీనర్సింహారెడ్డి ఏర్పాటు చేసిన మహాపడిపూజ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం కోటీ దీపోత్సవం ప్రధాన అర్చకుడు రేవల్లి రాజుశర్మ ఆధ్వర్యంలో గణపతి, కుమారస్వామి, నవగ్రహ హోమాలు, అయ్యప్పస్వామికి అభిషేకం, పడిపూజ నిర్వహించారు. గురుస్వామి జంగారెడ్డి ఆధ్వర్యంలో భజనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ హోంమంత్రి సబితాఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ మల్లు రవి, ఎల్బీనగర్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేశ్ హాజరయ్యారు. వారిని లక్ష్మీనర్సింహారెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ దశరథ్‌నాయక్, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి, కందుకూర్ జడ్పీటీసీ జంగారెడ్డి, సర్పంచులు వేణుగోపాల్, నర్సింహ, నరేందర్, ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్, లక్ష్మయ్య, నాయకులు భాస్కర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, భీక్యానాయక్, సుదర్శన్‌రెడ్డి, జంగారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, కేశవరెడ్డి, జయేందర్‌రెడ్డి, రమణరెడ్డి, చందోజీ, రామకృష్ణ, నర్సింహ, భిక్షపతి, వెంకటేశ్, శ్రీను, రాజేశ్‌కన్నా, లాయక్‌అలీ, మల్లేశ్‌గౌడ్, వెంకట్రాంరెడ్డి, జగన్, బాబా, సురేందర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, శ్లోకరెడ్డి, యాదయ్య, ఖలీల్, గణేశ్‌గౌడ్, రాములు, సాయి, ఇక్బాల్, శ్రీకాంత్, మల్లేశ్, మహేశ్, శ్రీను, మహేశ్‌గౌడ్, వివిధ పార్టీల, యువజన సంఘాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

సైబరాబాద్‌లో.. పదోన్నతి పొందిన సీఐలకు పోస్టింగ్‌లు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పదోన్నతి పొందిన ఇన్‌స్పెక్టర్లకు పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్య బుధవారం పోస్టింగ్‌లు కల్పిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. వీరంతా ఇటీవల ఎస్‌ఐ నుంచి ఇన్‌స్పెక్టర్‌లుగా పదోన్నతులు పొందారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌కు 19 మందిని కేటాయించడంతో వారికి పోస్టింగ్‌లను ఇచ్చారు.

ఇన్‌స్పెక్టర్	ప్రస్తుత స్థానం
కొక్కండ బాలరాజు	సీసీఎస్ శంషాబాద్
దాసరిరాజు అశోక్	అదనపు ఇన్‌స్పెక్టర్, రాజేంద్రనగర్
ఎం.ప్రవీణ్‌రెడ్డి	ఎస్‌ఓటీ శంషాబాద్
ఎన్.తిరుపతి	డీఐ బాలానగర్, సనత్‌నగర్
కె.నవీన్‌కుమార్	అదనపు ఇన్‌స్పెక్టర్, నార్సింగి
సైదులు పోలే	డీఐ మాదాపూర్
పులూరి నరేష్	పోలీసు కంట్రోల్ రూం
గోపు గోపీనాథ్	అదనపు ఇన్‌స్పెక్టర్ కేపీహెచ్‌బీ
రవి మోగిచర్ల	మాదాపూర్ ట్రాఫిక్-11
జక్కుల హనుమంత్	అదనపు ఇన్‌స్పెక్టర్ మైలార్‌దేవ్‌పల్లి
వీరాజలా సుధీర్‌కుమార్	సీసీఎస్ మాదాపూర్
శివకుమార్ వాల్పుల	సైబర్ క్రైమ్స్
కాటకం శ్రీనివాస్	సైబర్ క్రైమ్స్
ఎం.మహేష్‌గౌడ్	అదనపు ఇన్‌స్పెక్టర్ కూకట్‌పల్లి
ఎం.భూపతి	బాలానగర్ ట్రాఫిక్ పీఎస్
పి.యాదయ్య గౌడ్	అదనపు ఇన్‌స్పెక్టర్ మాదాపూర్
టంగుటూరి శ్రీను	అదనపు ఇన్‌స్పెక్టర్ అల్వాల్
సీహెచ్ రామయ్య	అదనపు ఇన్‌స్పెక్టర్ గచ్చిబౌలి
డి.దాసురు	సైబరాబాద్ పీసీఆర్

ఏడుగురు ఇన్‌స్పెక్టర్లు బదిలీ, పోస్టింగ్‌లు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఏడుగురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ వారికి పోస్టింగ్‌లను ఇస్తూ పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్య బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న గచ్చిబౌలి పీఎస్‌కు ఇన్‌స్పెక్టర్ స్థానాన్ని భర్తీ చేశారు. ఈ పీఎస్ పోస్టింగ్ కోసం చాలా మంది అధికారులు పోటీపడినట్లు విశ్వసనీయ సమాచారం. బదిలీ పోస్టింగ్‌లు పొందిన అధికారుల వివరాలు.

అధికారి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
ఎం.గంగాధర్	ఎస్‌హెచ్‌ఓ, రాయదుర్గం పీఎస్	ఎస్‌హెచ్‌ఓ, గచ్చిబౌలి పీఎస్
ఎం.రాంబాబు	సీసీఎస్ మాదాపూర్	ఎస్‌హెచ్‌ఓ రాయదుర్గం
ఈ.శ్రీనివాస్‌రెడ్డి	ఎస్‌ఓటీ శంషాబాద్	మహిళ పీస్ ఐటీ కారిడార్
కె.శశాంక్‌రెడ్డి	డిటెక్టిక్ ఇన్‌స్పెక్టర్, మాదాపూర్	ఎస్‌హెచ్‌ఓ శంకర్‌పల్లి
జి.రాజగోపాల్‌రెడ్డి	మాదాపూర్ ట్రాఫిక్-11	మాదాపూర్ ట్రాఫిక్-1
జె.వేణుగోపాల్	బాలానగర్ ట్రాఫిక్-11	అటాచ్, సైబర్ క్రైం పీఎస్
టి.నర్సింగ్‌రావు	మాదాపూర్ ట్రాఫిక్-1	గచ్చిబౌలి ట్రాఫిక్-1

రెండేళ్లుగా ఇంటి సామగ్రి చోరీ

దొంగల ముఠా అరెస్టు

రూ.70వేల విలువచేసే సొత్తు, బైక్, టాటా ఏసీ ట్రాలీ, ఫోన్లు స్వాధీనం



వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ అశోక్

రాజేంద్రనగర్ : కొత్తగా నిర్మాణం జరిగే ఇండ్లల్లో తలుపులు, కిటికీలను చోరీ చేస్తున్న దొంగల ముఠాను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.70వేల విలువైన సొత్తుతోపాటు టాటా ఏసీ, ద్విచక్రవాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొన్నారు. బుధవారం రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ పి.అశోక్ వివరాలను వెల్లడించారు. మోహిదీపట్నం ప్రాంతానికి చెందిన మహ్మద్ జహీర్ (24) కారు డ్రైవర్. లంగర్‌హౌస్ మోహిదీకాలనీలో నివాసముండే మహ్మద్ అఫ్రోజ్‌ఖాన్ (22) వెల్డర్. విజయనగర్ కాలనీలో నివాసముండే మహ్మద్ ఫరుదుద్దీన్ అలియాస్ సోహేబ్ (27) బేకరీ పదార్థాల సరఫరా దారుడు. లక్ష్మీనగర్‌లో నివాసముండే షేక్ వాహేద్‌పాషా అలియాస్ వాహేద్ (23) వెల్డర్. పసుపుల సాయికుమార్ అలియాస్ కిరణ్ (19) వెల్డర్‌లు. వీరందరూ స్నేహితులు. జల్సాలకు అలవాటుపడి డబ్బుల కోసం కొత్తగా నిర్మించే ఇండ్లను టార్గెట్ చేసుకుని టేకు చౌకోట్లు, తలుపులు, కిటికీలను చోరీ చేస్తుంటారు. రాత్రి వేళల్లో కాలనీలలో తిరుగుతూ టాటా ఏసీలో సామగ్రిని చోరీచేసి టోలీచౌకి ప్రాంతంలో నివాసముండే నూర్ అనే వ్యక్తికి విక్రయించి సొమ్ము చేసుకొంటున్నారు. గత రెండేళ్లుగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిఘా పెట్టారు. మంగళవారం సాయంత్రం అత్తాపూర్ ప్రాంతంలో నిందితులు పోలీసులకు చిక్కారు. నూర్ పరారీలో ఉన్నాడు. విచారణలో రాజేంద్రనగర్ పీఎస్ పరిధిలో-4, గోల్కొండ పీఎస్ పరిధిలో-2, మైలార్‌దేవ్‌పల్లి పీఎస్ పరిధిలో-1, నార్సింగ్‌లో పీఎస్ పరిధిలో-1 ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు తేలింది. కేసును ఛేదించిన డీఐ నాగయ్య, ఎస్సై శేఖర్‌రెడ్డిలను ఏసీపీ అభినందించారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఉమేందర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

స్నాచర్‌పై పీడీయాక్ట్


నిందితుడు మనోజ్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ఒడిశాకు చెందిన చైన్‌స్నాచర్ మనోజ్ స్వైన్‌పై బుధవారం రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ పీడీ యాక్ట్‌ను విధించారు. మనోజ్, బీహార్‌కు చెందిన అనిల్, హాకీంలతో కలిసి శివారు ప్రాంతాల్లో చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. ఇప్పటి వరకు 8 నేరాలకు పాల్పడ్డారు. కీసర పీఎస్-4, కుషాయిగూడ-2, గోపాలపురం, లాలాగూడ పీఎస్‌ల పరిధిలో ఒక్కో కేసుల్లో నిందితులు. వీరు చైన్ స్నాచింగ్‌లతో పాటు బైక్ చోరీలకు కూడా పాల్పడ్డారు. ఇటీవల ఓ చైన్‌స్నాచింగ్‌కు పాల్పడే సమయంలో వృద్ధ దంపతులు తిరగబడి ప్రతిఘటించడంతో మనోజ్‌స్వైన్ పోలీసులకు దొరికిపోయాడు. విచారణలో అతని నేరాల చిట్టా బయటపడింది. దీంతో మనోజ్ స్వైన్ నేరాలను నియంత్రించేందుకు సీపీ మహేష్ భగవత్ పీడీ యాక్ట్ విధించడంతో అతన్ని బుధవారం చంచల్‌గూడ జైలుకు తరలించారు. మనోజ్‌ను ఓ కేసులో గత ఏడాది నవంబర్ 27న రాచకొండ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

డిగ్రీ సబ్జెక్ట్‌లో ఫెయిల్

మనస్తాపంతో 'సాగర్'లో దూకి ఆత్మహత్యాయత్నం

యువతిని కాపాడిన లేక్ పోలీసులు


యువతికి కౌన్సెలింగ్ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ ధనలక్ష్మి

బేగంపేట : డిగ్రీ సెమిష్టర్ పరీక్షల్లో ఒక సబ్జెక్ట్‌లో ఫెయిల్ అయినందుకు మనస్తాపానికి గురైన ఓ యువతి హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన లేక్ పోలీసులు ఆమెను కాపాడారు. లేక్ ఇన్‌స్పెక్టర్ ధనలక్ష్మి కథనం ప్రకారం... డిగ్రీ ఫైనల్ ఇయర్ సెమిష్టర్ పరీక్షల్లో నగరానికి చెందిన ఓ యువతి ఒక సబ్జెక్ట్‌లో ఫెయిల్ అయింది. దీంతో మనస్తాపానికి గురై బుధవారం మధ్యాహ్నం ట్యాంక్‌బండ్‌పై నుంచి సాగర్‌లో దూకేందుకు ప్రయత్నిస్తుండగా... పెట్రోలింగ్ చేస్తున్న లేక్ పోలీసులు గమనించి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ధనలక్ష్మి ఆమెకు కౌన్సెలింగ్ చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అనారోగ్యంతో యువకుడి ఆత్మహత్య


సదా కిరణ్ మృతదేహం

హైదర్‌నగర్ : ఆర్థిక ఇబ్బందులతో పాటు తీవ్ర అనారోగ్యంతో ఓ యువకుడు ఆత్మహ త్యకు పాల్పడ్డాడు. ఎస్‌ఐ రాజు యాదవ్ కథనం ప్రకారం.. హైదర్‌నగర్‌కు చెందిన సదా కిరణ్ (30) స్థానికంగా ఓ పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్నాడు. వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీనికితో డు ఆర్థికలు ఇబ్బందులు కూడా ఉండడంతో తీవ్ర ఆందోళన చెంది బుధవారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి సదాలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నీటి బకెట్‌లో పడి బాలుడు మృతి


యశ్వంత్(ఫైల్)

శంషాబాద్ రూరల్ : నీటి బకెట్‌లో పడి బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటన శంషాబాద్ మండలం మ ల్కారం గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకా రం.. మల్కారం గ్రామానికి చెందిన కారుకొండ శ్రీకాంత్, లత దంపతులకు కొడుకు యశ్వంత్(14 నెలల) ఉన్నాడు. బుధవారం ఉద యం శ్రీకాంత్ డ్రైవింగ్ కోసం బయటకు వెళ్లగా.. లత ఇంటి వద్దనే ఉన్నది. ఇంటి ముందు నల్లా వద్ద బకెట్ నిండా నీళ్లు ఉన్నా యి. బాలుడు ఆడుకుంటూ బకెట్ వద్దకు వెళ్లి అందులో పడి మృతి చెందా డు. దీంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది.

కుక్కల దాడిలో

18 గొర్రెపిల్లలు మృతి


మృతిచెందిన గొర్రెపిల్లలు

చేవెళ్ల: కుక్కల దాడిలో 18 గొర్రెపిల్లలు మృతి చెందిన సంఘటన చేవెళ్ల మండలం దామరగిద్ద గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. దామరగిద్ద గ్రామానికి చెందిన బ్యాగరి దుర్గయ్య తన గొర్రెలను మేతకు తీసుకెళ్లి మంగళవారం సాయంత్రం రోజుమాదిరిగా గొర్రెలను గ్రామానికి తీసుకువచ్చి పొలం వద్ద మందలో ఉంచాడు. అర్ధరాత్రి సమయంలో కుక్కలు గొర్రెల మందలో పడి అందులో ఉన్న 18 గొర్రెలను కొరికాయని తెలిపాడు. దీంతో అవి మృత్యువాత పడ్డాయన్నారు. లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని తెలిపాడు. తమ కుటుంబం గొర్రెలపైనే ఆధారపడి ఉందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని దుర్గయ్య కోరుతున్నాడు.



అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం వద్ద విజయవాడ నుంచి నగరానికి వస్తున్న హెచ్‌ఆర్55ఎన్8077 నంబర్ గల లారీ బుధవారం మధ్యాహ్నం డివైడర్ ఎక్కి ఫల్టీకొట్టింది. ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. సుమారు 3 గంటల పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

– అబ్దుల్లాపూర్‌మెట్

ఆర్టీసీ బస్సుపై కిరోసిన్‌పోసి నిప్పంటించారు..

ఇద్దరు మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ ప్రతినిధులు అరెస్టు


వివరాలను వెల్లడిస్తున్న నార్త్ జోన్ డీసీపీ సుమతి

మారేడ్‌పల్లి : పార్కింగ్ చేసిన ఆర్టీసీ బస్సుపై కిరోసిన్‌పోసి నిప్పంటించిన ఇద్దరు మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ ప్రతినిధులను చిలకలగూడ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం నార్త్‌జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీసీపీ బి. సుమతి గోపాలపురం ఏసీపీ శ్రీనివాసరావుతో కలిసి వివరాలను వెల్లడించారు. హన్మకొండ ప్రాంతానికి చెందిన గోవింద నరేష్ ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తూ. .మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కరీంనగర్ జిల్లాకు చెందిన బెజ్జంకి అనిల్ ఎల్‌ఎల్‌బీ ఫైనల్ ఇయర్ చదువుతూ...ఇదే సంఘంలో సభ్యుడిగా పని చేస్తున్నాడు. గత సంవత్సరం డిసెంబర్ 21న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అరెస్టును రసిస్తూ వీరు జామై ఉస్మానియా ప్రాంతంలో పార్కింగ్ చేసిన ముషీరాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (నెంబర్ ఏపీ 28 జడ్ 130)పై కిరోసిన్‌పోసి నిప్పంటించారు. అలాగే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బస్సు డ్రైవర్ ఆకాంత కృష్ణ చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు న మోదు చేసుకుని పోలీసులు సీసీ పుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించారు. బుధవారం వారిద్దరిని అరెస్టు చేశారు. సమావేశంలో సీఐ కావాటి శ్రీనివాస్, ఎస్‌ఐ రాజేష్ పాల్గొన్నారు.

నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ప్లాట్లు ఆక్రమణ

నలుగురిపై కేసు నమోదు

ఘట్‌కేసర్ : నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి.. ప్లాట్లను ఆక్రమించిన వ్యక్తులపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... సికింద్రాబాద్ సీతాఫల్‌మండికి చెందిన కేఎన్‌డీ ప్రసాదరావు తన తండ్రి కె.వెంకట వీర రాఘవరావు ఘట్‌కేసర్ గోకుల్‌నగర్‌లో ప్లాట్ల నెంబర్లు 65,66,79,80, 69 బై 1 లో 800 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి కుటుంబ సభ్యుల పేరిట జీపీఏ చేశాడు. రాఘవరావు 2011లో చనిపోయాడు. ఇదే అదనుగా భావించిన ఎ.సత్తయ్య, టి. గోపాల్‌రెడ్డి, ఆర్. యాదగిరి, జి. శంకర్‌లు కలిసి చనిపోయిన వ్యక్తి తమకు జీపీఏ ఇచ్చాడని నకిలీ డాక్యుమెంట్లు సృష్టిం చారు. ఇటీవల కేఎన్‌డీ ప్రసాద్ ఆన్‌లైన్ ద్వారా ఈసీలు వెరిఫికేషన్ చేయగా తమ పేర్లకు బదులుగా చనిపోయిన తండ్రియే గోపాల్‌రెడ్డి తదితరులకు ఇటీవల జీపీఏ ఇచ్చినట్లు రికార్డులో ఉన్నది. దీంతో బాధితుడు తమ ఆస్తి విషయంలో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితులు సత్తయ్య, శంకర్‌తో పాటు మరో ఇద్దరిపై ఛీటింగ్ కేసు నమోదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

Who is sitting opposite to F ?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

Bank Specialist Officers Exam Special

Model Paper

Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:

'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.

Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:

4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:

Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order.

A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of
the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old (d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.

As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:

Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191
(c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by
(e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Directions(21-25): Read the following information and answer the questions that follow:

Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:

P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:

Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.

You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:

In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY

1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C 8-B 9-D 10-E 11-A 12-C 13-A 14-B 15-D 16-C 17-A 18-B 19-D 20-D 21-A 22-C 23-B 24-D 25-D 26-E 27-A 28-C 29-D 30-A 31-E 32-D 33-A 34-A 35-B 36-D 37-E 38-A 39-C 40-B

సావిత్రిబాయి పూలేకు నివాళి

ఇబ్రహీంపట్నంరూరల్/మంచాల/యాచారం/పెద్దఅంబర్‌పేట: మహాత్మా సావిత్రిబాయి పూలే 187వ జయంతిని నియోజకవర్గంలో నిర్వహించారు. ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల్లో పలుపార్టీల నాయకులు, యువజనసంఘాల నాయకులు, ఉపాధ్యాయులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. దేశంలో మొట్టమొదటగా మహిళా ఉపాధ్యాయురాలుగా పేరొందిన సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి విద్యార్థినీ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.



మంచాల : ఆరుట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రిబాయికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ఇబ్రహీంపట్నంరూరల్ : ఇబ్రహీంపట్నంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్‌గౌడ్ తదితరులు



యాచారం: కస్తూర్బా పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఇబ్రహీంపట్నంరూరల్: వసుంధర జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీఆర్‌ఎస్వీ జిల్లా నాయకుడు రాజు తదితరులు



పెద్దఅంబర్‌పేట: నగర పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న చైర్‌పర్సన్ ధనలక్ష్మి ప్రధానోపాధ్యాయుడు పాండురంగం, ఉపాధ్యాయులు



రమేశ్‌కు సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎంకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ రమేశ్‌గౌడ్

సీఎం సహాయ నిధి పేదలకు అండ

యాచారం : సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు అండగా నిలుస్తున్నదని యాచారం జడ్పీటీసీ రమేశ్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన బీ రమేశ్‌కు రూ.15వేల సీఎం సహాయ నిధి చెక్కును బుధవారం ఎంకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన ఆ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంతో పేదల కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నదన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి తలారి మల్లేశ్, నాయకులు శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

24గంటల విద్యుత్‌తో సాగు వెలుగులు

- మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరమణారెడ్డి

ఇబ్రహీంపట్నం, నమస్తేతెలంగాణ: తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కరెంటు కష్టాలు వస్తాయని తప్పుడు ప్రచారం చేసిన వారికి నేడు ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుండడంతో ప్రతిపక్షాల కండ్లు మండుతున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో చెప్పిన మాటలు నేడు అక్షర సత్యాలుగా సాక్షాత్కరిస్తున్నాయన్నారు. వ్యవసాయినికి నిరంతరాయంగా విద్యుత్ ఇవ్వడం ద్వారా కొత్త రాష్ట్రమైన తెలంగాణ చరిత్రను సృష్టించిందన్నారు. రైతులు భూగర్భజలాల లభ్యతమేరకు కరెంటును వాడుకోవాలంటే ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని కోరారు. వ్యవసాయరంగానికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. బీడుభూములను సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టినట్లు గుర్తు చేశారు. సమావేశంలో మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ దండేటికార్ రవి, డైరెక్టర్లు కిషన్‌రెడ్డి, జంగయ్య, యాదయ్య, మచ్చ లక్ష్మణ్, అనసూయ, బుచ్చిరెడ్డి, జగదీష్, పీఏసీఎస్ చైర్మన్ ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి పొందిన సీఐకి సన్మానం

ఆదిబట్ల: ఆదిబట్ల ఎస్‌ఐగా పని చేసి సీఐగా ఉద్యోగోన్నతి పొందిన కృష్ణంరాజును ఎంపీ పటేల్‌గూడ సర్పంచ్ పొట్టిరాములు బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. అలాగే ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న సీఐ గోవిందారెడ్డిని కూడా ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. ఆదిబట్లలో ఎస్‌ఐగా విధులు నిర్వహించిన కృష్ణంరాజు ప్రజలతో మమేకమై శాంతి భద్రతలకు పాటుపడినట్లు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగోన్నతి రావడం సముచితమని ఆయన పేర్కొన్నారు. పని చేసిన చోట ప్రజల మన్ననలు పొందడం తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సీఐ కృష్ణంరాజును సన్మానిస్తున్న సర్పంచ్ రాములు

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

మంచాల : మండలంలోని జాపాల గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తున్నట్లు సర్పంచ్ పుడుతల నాగరాజు అన్నారు. బుధవారం పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభకు సర్పంచ్ హాజరై మాట్లాడారు. గ్రామసభల ద్వారా గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కరించుకోవచ్చునని ఆయన అన్నారు. కార్యక్రమంలో వార్డుమెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ నాగరాజు

క్రీడలతో స్నేహభావం పెంపు

- టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి



లష్కర్‌గూడ యువతకు క్రికెట్ కిట్ అందజేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: యువకుల్లో స్నేహభావాన్ని పెంపొందించేందుకు క్రీడలు దోహదపడుతాయని కేసీఆర్ ఫౌండేషన్ చైర్మన్, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని లష్కర్‌గూడ గ్రామ యువతకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆయన క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని యువత, విద్యార్థులు క్రీడలకు కూడా సమయాన్ని కేటాయించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మాల కిరణ్‌కుమార్‌గౌడ్, అంతటి ధనంజయగౌడ్, యువజన నాయకులు సీక సాయికుమార్‌గౌడ్, ఉప్పు రాములు, కిషన్, ఏసూరి శేఖర్, శ్రీనివాస్, మురళి, సాయియాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, వంశీ, నర్సింహ, హేమేందర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌ను గౌరవించాలి

- ఎంపీపీ నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, నమస్తేతెలంగాణ: సీనియర్ సిటిజన్స్‌ను గౌరవించి వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసిందని ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి, కౌన్సిలర్ ఆకుల యాదగిరి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ దవాఖానలో సీనియర్ సిటిజన్స్‌కు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్స్‌కు చెవి, ముక్కు, గొంతు, కాళ్లు, పండ్లు, ఇతరత్ర వ్యాధులకు ఈ శిబిరంలో పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అనిల్‌కుమార్, డీపీఎం సరస్వతి, ఏపీఎం రవీందర్, కొండయ్య, వైద్యులు శ్రీదేవి, లక్ష్మి, ప్రవీణ్, మోహన్, శివశంకర్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ సిటిజన్స్‌కు కంటి పరీక్షలు చేస్తున్న ఎంపీపీ నిరంజన్‌రెడ్డి, వైద్యుడు

సీసీరోడ్డును ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యే కిషన్‌రెడ్డిని కలిసిన రాయపోల్, మందగూడ గ్రామస్తులు

ఇబ్రహీంపట్నంరూరల్: మండల పరిధిలోని రాయపోల్ అనుబంధ గ్రామమైన మందగూడ గ్రామానికి సీసీరోడ్డు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు. బుధవారం టీఆర్‌ఎస్ రాయపోల్ గ్రామాధ్యక్షుడు శ్రీధర్, మండల నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాయపోల్ నుంచి మందగూడ గ్రామానికి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సీసీరోడ్డును ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయా గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీసీరోడ్డు నిర్మాణానికి తమ నిధుల నుంచి రూ.25లక్షలు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి, టీఆర్‌ఎస్వీ మండల నాయకుడు డొంకని బాలరాజు గౌడ్, టీఆర్‌ఎస్ గ్రామ ఎస్సీసెల్ అధ్యక్షుడు హనుమండ్ల సురేందర్, నాయకులు కృష్ణగోపాల్, మందగూడ గ్రామస్తులు అంజిరెడ్డి, బాల్‌రెడ్డి, జంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న రాయపోల్, మందగూడ గ్రామస్తులు

సీఎం సహాయ నిధి పేదలకు వరం

★ ఎమ్మెల్యే యాదయ్య



శ్రీనివాస్‌కు సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య తదితరులు

షాబాద్: సీఎం సహాయనిధి పేదలకు వరమని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం షాబాద్‌లో నాగరగూడ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు రూ. 60వేల సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు కార్పొరేట్ దవాఖానల్లో వైద్యం చేయించుకునేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. చికిత్స అనంతరం సీఎం సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు డబ్బులు అందజేస్తున్నదన్నారు. పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు అవినాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి



మొయినాబాద్: హిమాయత్‌నగర్ కూడలిలో నివాళి



శంకర్‌పల్లిరూరల్: కొండకల్‌తండా ప్రాథమిక పాఠశాలలో..

మొయినాబాద్: చదువుల తల్లి, మహిళా లోకానికి ఆదర్శప్రాయురాలు, ఉద్యమకారురాలు అయిన సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో బహుజనుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బహుజనుల హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్గని రాజేష్‌గౌడ్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ 18వ శతాబ్దంలో మహిళలు విద్య నేర్చుకోవడం నేరమని ఆంక్షలు విధించిన రోజుల్లో సావిత్రిబాయి సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే సహకారంతో చదువుకుని దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా ఎదిగారని తెలిపారు. కార్యక్రమంలో జనసంఘ్ నాయకులు సతీష్, నాయకులు శ్రీనివాస్, జయవంత్, లక్ష్మణ్, స్వామి, శ్రీను, వెంకటేశ్‌గౌడ్, దర్శన్, రాజు, సుధాకర్, వాసు, జీవన్, ప్రభాకర్, రవి, రవియాదవ్, సునీల్, నవీన్‌గౌడ్, శ్రీధర్ పాల్గొన్నారు.

చేవెళ్ల నియోజకవర్గంలో సావిత్రిబాయి జయంతి వేడుకల్లో పలువురి నివాళి

కొండకల్‌తండా ప్రాథమిక పాఠశాలలో...

శంకర్‌పల్లి రూరల్: సావిత్రిబాయిపూలే సేవలు మరువలేనివని కొండకల్‌తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మారేపల్లి అశోక్ పేర్కొన్నారు. జయంతిని కొండకల్‌తండా ప్రాథమిక పాఠశాలలో నిర్వహించి నివాళులర్పించారు.

సావిత్రీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

చేవెళ్ల: మహనీయుల జీవితాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ టేనావతి అన్నారు. చేవెళ్ల ఆదర్శ పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించిన సావిత్రిబాయి

శంకర్‌పల్లి: దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించిన సంఘ సంస్కర్త సావిత్రిబాయిపూలే అని శంకర్‌పల్లి సరస్వతి శిశుమందిరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరయ్య, స్థానిక సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్(సతీష్) పేర్కొన్నారు. సావిత్రిబాయి జయంతిని సరస్వతి శిశుమందిరం పాఠశాల, సేవా ఫౌండేషన్ కార్యాలయాలలో నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, జైరాంరెడ్డి, సురేశ్, శ్రీపాల్, సాకేత్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సేవా ఫౌండేషన్ సభ్యుడు నర్సింహగౌడ్, కండక్టర్ రాజు, శ్రీకాంత్, ఉపాధ్యాయిని కళావతి, విద్యార్థులున్నారు.



చేవెళ్ల ఆదర్శ పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



శంకర్‌పల్లి: సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో..

ఘనంగా అయ్యప్ప పడిపూజ



అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య, ఎంపీపీ జ్యోతి, జడ్పీటీసీ లక్ష్మి, సహకార సంఘం చైర్మన్ అవినాశ్‌రెడ్డి తదితరులు

షాబాద్: బొబ్బిలిగామ గ్రామంలో బుధవారం అయ్యప్ప పడిపూజ ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎంపీపీ జ్యోతి, జడ్పీటీసీ లక్ష్మి, సహకార సంఘం చైర్మన్ పట్నం అవినాష్‌రెడ్డి తదితరులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారులు గీతాలు ఆలపించారు. స్వామివారి కోసం మండపాన్ని 18 మెట్లతో అలంకరించి పూజ జరిపించారు. అనంతరం స్వాములు ఇరుముడులు కట్టుకుని శబరిమాల యాత్రకు పయనమయ్యారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీ చంద్రశేఖర్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నర్సింగ్‌రావు, మాజీ అధ్యక్షుడు మల్లేష్ పాల్గొన్నారు.

'గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి'

షాబాద్: మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని తిమ్మారెడ్డిగూడ సర్పంచ్ మద్దూరు మల్లేష్ అన్నారు. బుధవారం తిమ్మారెడ్డిగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తానన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతీ ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఇంటి పన్నులు చెల్లించి గ్రామపంచాయతీల అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, వార్డు సభ్యులు ఉన్నారు.



తిమ్మారెడ్డిగూడ గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ మల్లేష్

గుండెపోటుతో ఎంపీటీసీ బుచ్చమ్మ మృతి

షాబాద్ : దామర్లపల్లి గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామమైన లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన ఎంపీటీసీ తోలు బుచ్చమ్మ(65)బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, సహకార సంఘం చైర్మన్ అవినాశ్‌రెడ్డి, జడ్పీటీసీ లక్ష్మి అక్కడికి చేరుకుని మృతదేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ఎంపీటీసీ మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పోచమ్మ, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రాజేందర్‌గౌడ్, మండలాధ్యక్షుడు నర్సింగ్‌రావు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, సహకార సంఘం చైర్మన్ అవినాశ్‌రెడ్డి

అర్హులకు ఆసరా పింఛన్లు అందేలా కృషి

★ ఎంపీడీఓ పద్మావతి

షాబాద్: గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులందరికి ఆసరా పథకం ద్వారా పింఛన్లు అందించేందుకు కృషి చేస్తామని ఎంపీడీఓ పద్మావతి అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిషత్తు కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పింఛన్లు మంజూరు చేయాలని ఎంపీడీఓకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు పేదలకు దరిచేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇప్పటికే చాలామందికి ఆసరా పథకం ద్వారా పింఛన్లు అందిస్తున్నామన్నారు. మిగిలిన వారికి కూడా పింఛన్లు అందేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. కొంతమంది లబ్ధిదారుల వేలిముద్రలు సరిగ్గా పడకపోవడంతో పింఛన్లు ఇవ్వడంలో ఆలస్యం జరుగుతున్నదని.. అలాంటి సమస్యలు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లక్ష్మి ఉన్నారు.

ఈ-పాస్ మిషన్ ద్వారా ఎరువులు విక్రయించాలి

★ ఏడీఏ దేవకుమార్



ఎరువుల దుకాణాల డీలర్లతో సమావేశమైన ఏడీఏ దేవకుమార్

మొయినాబాద్: రైతులకు ఎరువులను ఈ-పాస్ మిషన్ ద్వారా విక్రయించాలని ఏడీఏ దేవకుమార్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎరువుల దుకాణం డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా ఈ-పాస్ విధానం ద్వారా ఎరువులు విక్రయించాలని, మాన్యువల్‌గా అమ్మరాదని సూచించారు. అలా అమ్మినా, యూరియాను అధిక ధరలకు విక్రయించినా.. ఆడీలర్ల లైసెన్సులు శాశ్వతంగా రద్దు చేస్తామని హెచ్చరించారు. ఎరువులు కొనడానికి వెళ్లినప్పుడు రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ కార్డు లేకుండా డీలర్లు ఎరువులు విక్రయించరాదని స్పష్టం చేశారు. ప్రతి రోజూ దుకాణంలోని స్టాక్‌కు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని చెప్పారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి రాగమ్మ, ఏఈఓలు భారతి, హీన పాల్గొన్నారు.



హైతాబాద్‌లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న డాక్టర్ మధుసూదన్

గాలికుంటు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

★ పశుసంవర్ధకశాఖ చేవెళ్ల డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ మధుసూదన్

షాబాద్: పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్ అన్నారు. బుధవారం హైతాబాద్ గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. మూగజీవాలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిబిరంలో జబ్బుపడిన పశువులకు చికిత్స, పశువుల్లో గర్భకోశ వ్యాధుల నిర్ధారణ, చూలు నిర్ధారణ పరీక్షలు, ఎదకురాని పశువులకు చికిత్స, వివిధ రకాల శస్త్ర చికిత్సలు, ఏలిక పాముల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు వివరించారు. మూడు నెలలకు పైగా వయస్సు కలిగిన దూడలకు కూడా ఈ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏడాదిలో రెండు విడతలు పశువులకు గాలికుంటు టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి కార్తీక్, సిబ్బంది సంపత్, శ్రీను, విజయ్, లతీఫ్, కిష్టయ్య ఉన్నారు.

రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

★ పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య

షాబాద్: గ్రామాలకు రోడ్లు వేయించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని షాబాద్ పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య అన్నారు. బుధవారం సీతారాంపూర్ గ్రామంలో రూ.5లక్షల జిల్లా పరిషత్తు నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో సీసీ రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. మురుగునీరు రోడ్లపై పారకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా పరిషత్తు, ఎన్‌ఆర్‌జీఏస్ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు రోడ్డు పనుల్లో నాణ్యత లోపించకుండా సక్రమంగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, ఏకాంబర్‌రెడ్డి ఉన్నారు.



సీతారాంపూర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య తదితరులు



హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో..

టెక్నాలజీ ఫ్యూజన్

నేరాలు జరగకుండా అరికట్టడమే లక్ష్యం..

ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్‌కు ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్లు (సీసీసీ)

ప్రతి అంశంపై విశ్లేషణ.. క్షేత్రస్థాయికి సూచనలు

నగరంలోని సీసీ కెమెరాలు సీసీసీకి అనుసంధానం

ప్రతి నేరస్తుడి కదలికలపై నిఘా..

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ పోలీసులు టెక్నాలజీలో మరో మైలురాయికి చేరుకున్నారు. నేరం జరిగిన తరువాత దానిని దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవడం ఒక ఎత్తైతే.. అసలు నేరం జరగకుండా చేయడం మరో ఎత్తు. ఇప్పుడు హైదరాబాద్ పోలీసులు టెక్నాలజీని ఉపయోగించి నేరం జరగకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఇప్పుడు నేర నియంత్రణ, నేరాల ఛేదన, ట్రాఫిక్‌లో నిబంధనల ఉల్లంఘనలు, ప్రమాదాల నివారణ, క్షేత్ర స్థాయి పర్యవేక్షణ అంతా కమిషనరేట్ కార్యాలయం నుంచి టెక్నాలజీ పరంగా కొనసాగనుంది. ఇందులో భాగంగానే కమిషనరేట్ కార్యాలయంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన రెండు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను డీజీపీ మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ పోలీసులు మంగళవారం ప్రారంభించారు. ఇప్పటి వరకు వేర్వేరు విభాగాలుగా కొనసాగిన సాంకేతిక పరమైన అంశాలన్నీ ఒకే చోట నుంచి నిర్వహిస్తూ ఈ కేంద్రాలను టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లుగా నామకరణం చేశారు. ట్రాఫిక్ విభాగానికి ఒకటి, శాంతి భద్రతల విభాగానికి మరో టెక్నాలజీ ఫ్యూజన్‌ను ఏర్పాటు చేశారు. డాటా ఎనలటిక్స్ అనేది పోలీసులకు ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నది.. అది అన్ని విధాలుగా పోలీసులకు ఉపయోగపడనుంది. ప్రతి అంశంలో డాటాను సమకూర్చుకొని ఎప్పటికప్పుడు విశ్లేషణ చేస్తూ అందుకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకోనున్నారు. ఈ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లలో అత్యాధునిక సాఫ్ట్‌వేర్లతో డాటా ఎనలటిక్స్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీసులు బిగ్ డాటా ఎనలటిక్స్ కేంద్రాన్నే నిర్వహిస్తున్నారు. లక్షలాది వీడియోలు, ఫొటోలు ఇప్పటికే హైదరాబాద్ పోలీసుల వద్ద డాటా బేస్‌లో నిక్షిప్తమై ఉంది. హైదరాబాద్‌లో ఇప్పటికే నేను సైతం, కమ్యూనిటి పోలీసింగ్ విధానంలో రెండున్నర లక్షలకుపైగా సీసీ కెమెరాలు ఏర్పాటయ్యాయి. కమ్యూనిటీ సీసీ కెమెరాలను కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లకు అనుసంధానం చేశారు. పోలీస్‌స్టేషన్, జోన్, మెయిన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేశారు. నగరవ్యాప్తంగా ఉండే సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలోని సిబ్బందికి ఎప్పటికప్పుడు ఈ టెక్నాలజీ కేంద్రం నుంచి సీసీసీ సిబ్బంది సూచనలిస్తుంటారు.

అమలుచేయనున్న టెక్నాలజీ ఇదే..

బంజారాహిల్స్ రోడ్డు నెం.12లో 20 అంతస్తుల కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్(సీసీసీ)ను నిర్మిస్తున్నారు. దీనిని ఈ ఏడాది చివరినాటికి ప్రారంభించే లక్ష్యంతో పనులను శరవేగంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే 12 అంతస్తుల నిర్మాణం కూడా పూర్తయ్యింది. అయితే సీసీసీలో ఏర్పాటు చేసే టెక్నాలజీపై ఇప్పటికే పోలీసులు అధ్యయనం చేశారు. అందుకు తగ్గట్టుగానే హైదరాబాద్‌లో టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. దీనికి మరింత అధునికతను జోడించి ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లలో వాడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ కమిషనరేట్‌లోని టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లలో ఉపయోగిస్తున్న టెక్నాలజీ మాదిరిగానే కొత్తగా అందుబాటులోకి రానున్న ప్రధాన సీసీసీలోను ఏర్పాటు చేయనున్నారు. దీనిని పైలట్ ప్రాజెక్ట్‌గా హైదరాబాద్‌లో అమలు చేస్తున్నారు. సీసీసీ భవన నిర్మాణం పూర్తయ్యే వరకూ సమాంతరంగా టెక్నాలజీని అభివృద్ధి చేసి టెక్నాలజీతో రాష్ట్ర పోలీసు సేవలన్నీ ఒకే గొడుగు కిందకు తేనున్నారు.


ఫేషియల్ రికగ్నిషన్ వింగ్‌ను ప్రారంభిస్తున్న పోలీసు కమిషనర్ వీవీ శ్రీనివాసరావు

టెక్నాలజీ ఫ్యూజన్‌లో ఏముంటాయంటే..

క్రైమ్ అండ్ క్రిమినల్ డాటా

క్రైమ్ అండ్ క్రిమినల్ డాటాను ఒకే చోటకు తెచ్చారు. ఇందులో నేరాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన వివరాలను క్రైమ్ డాటాను విశ్లేషిస్తూ తగిన చర్యలు తీసుకుంటారు. దేశ వ్యాప్తంగా ఉన్న నేరస్తుల డాటాను, ఎప్పటికప్పుడు అరెస్టయ్యే వివిధ నేరాలకు సంబంధించిన నేరస్తుల వివరాలను డాటాబేస్‌లో నిక్షిప్తం చేశారు. ఒక నేరం జరిగిందంటే.. అది ఎవరు చేసి ఉంటారు.. అలాంటివి గతంలో ఎక్కడ జరిగాయి అనే అంశాలను విశ్లేషిస్తూ క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేసే అధికారికి పూర్తి సమాచారాన్ని అందిస్తారు.



డయల్ 100, హాక్ ఐ

డయల్ 100 నుంచి వచ్చే ఫిర్యాదులు, హాక్‌ఐ నుంచి వచ్చే ఫిర్యాదులు, మహిళల సురక్షితమైన ప్రయాణం కోసం ఎస్‌ఓఎస్ బటన్‌ను ఉయోగించుకునే వారు, ప్రజల సూచనలు, సలహాలు ఇవన్నీ ఒకే విభాగం సిబ్బంది పరిశీలిస్తూ వాటిని ఆయా పోలీస్ స్టేషన్లకు చేరవేసి, వాటి పురోగతిని పరిశీలిస్తుంటారు.



ఇన్వెస్టిగేషన్ అనాలసిస్

కేసుల దర్యాప్తుకు సంబంధించిన విశ్లేషణ, నేరస్తులకు ఏ కేసులో శిక్ష పడింది, ఏ కేసులో పడలేదు, అందుకు గల కారణాలు తదితర అంశాలను ఇక్కడ పరిశీలించి డాటాను ఒక చోటకు చేర్చి దర్యాప్తు అధికారులకు అందిస్తారు.



ట్రాఫిక్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్

నగరంలో ట్రాఫిక్ నిబంధనలను పాటించని వారిపై ఇప్పుడు పూర్తి స్థాయి సీసీ కెమెరాల నిఘా ఉంటుంది. నిబంధనలు పాటించని వారికి వెంటనే చలాన్ పడుతుంది. మరో పక్క ట్రాఫిక్ రద్దీ ఎక్కడుంది, రద్దీకి గల కారణాలను ఎప్పటికప్పు సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తూ క్షేత్ర స్థాయి సిబ్బందికి ఇక్కడి నుంచి సూచనలు సలహాలు ఇస్తారు, దాంతో పాటు ట్రాఫిక్ అలర్ట్స్‌ను సోషల్‌మీడియా ద్వారా వాహనదారులకు చేరవేస్తారు, నగరంలోని అన్ని కూడళ్లలోని సీసీ కెమెరాలు, ప్రధాన రహదారులలోని కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఈ కేంద్రానికి అనుసంధానమై ఉంటాయి. ముమ్ముందు రాబోతున్న ఐటీఎంఎస్(ఇంటలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్), నెంబర్ ప్లేట్ రికగ్నిజేషన్ కెమెరాలు ఈ కేంద్రానికి అనుసంధానమై ఉంటాయి. ప్రతి అంశం ఇక్కడ నిక్షిప్తమై ఉంటుంది. కేసుల దర్యాప్తునకు ఇక్కడి నుంచి ఏదైనా సమాచారం కావాలంటే క్షణాలలో అందుతుంది.





సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్

ఇప్పుడు సోషల్‌మీడియా కీలక భూమిక పోషిస్తున్నది. దీనిపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుంది. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, పుకార్లు, అపోహలు ఇలా శాంతిభద్రతలకు విఘాతం కల్గించే అంశాలు దావానంలా సోషల్‌మీడియా ద్వారా వ్యాపిస్తుంటాయి. ఇలాంటి వాటిపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుంది. దాంతో పాటు సోషల్‌మీడియా ద్వారా పోలీసులకు వచ్చే ఫిర్యాదులు, సలహాలు, సూచనలు ఈ విభాగం పరిశీలిస్తుంది.





రోడ్డు ప్రమాదాలు

రోడ్డు ప్రమాదాలు ఎక్కడ జరుగుతున్నాయి, వాటి నివారణకు చర్యలు, ఎందుకు జరుగుతున్నాయి, ప్రమాదాల నివారణకు చర్యలు ప్రతి అంశానికి సంబంధించిన విశ్లేషణ ఇక్కడ జరుగుతుంది.

ఫేషియల్ రికగ్నైజేషన్ యూనిట్

పోలీసుల వద్ద దేశ వ్యాప్తంగా నేరస్తుల డాటా ఉంది. వారి ఫొటోలు డాటాబేస్‌లో నిక్షిప్తమయ్యాయి. ఫేషియల్ రికగ్నైజేషన్ కెమెరాలు ప్రతి ఒక్కరి ముఖాలను గుర్తిస్తాయి, పోలీసుల డాటాబేస్‌లో ఉన్న ఫొటోలతో పోల్చుకొని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు సమాచారం ఇస్తాయి. నగరంలోకి వచ్చిపోయే ప్రధాన మార్గాలు, రద్దీ ప్రాంతాలలో ఎక్కువగా ఈ కెమెరాలను ఉపయోగిస్తారు. కెమెరాలలో డాటాబేస్‌లో ఉన్న నిందితుల ఫొటోలతో సరిపోలడం, దాదాపు అలాంటి ముఖ కవళికలు ఉన్నట్లు సాఫ్ట్‌వేర్ గుర్తిస్తే స్థానిక పోలీసులు అప్రమత్తమై నిందితులను పట్టుకుంటారు.

పెట్రోల్ వాహనాల ట్రాకింగ్ డాటా

క్షేత్రస్థాయిలో ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సెక్టార్ల వారీగా తిరిగే పెట్రోలింగ్ వాహనాలకు సంబంధించిన సమగ్ర సమాచారం, అవి ఏ సమయంలో ఎక్కడున్నాయి, ఎక్కడక్కెడ తిరగడంతో నేరాలు నివారణ అవుతున్నాయి.. ఎక్కడ తిరగకపోవడంతో నేరాలు జరుగుతున్నాయనే విషయాలను ఎప్పటికప్పుడు గమనించే సూక్ష్మ పరిశీలన ఇక్కడ ఉంటుంది.



సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : వచ్చే ఏడాది డిసెంబర్‌నాటికి ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు కలిపి మొత్తం 22ప్రాజెక్టులను దశలవారీగా అందుబాటులోకి తేనున్నారు. ఈ మేరకు అధికారులకు లక్ష్యనిర్ధారణ చేసిన మంత్రి కేటీఆర్ ఆ వివరాలను బుధవారం ప్రకటించారు. ఇవి అందుబాటులోకి వస్తే నగరంలో చాలా వరకు ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కారమయ్యే అవకాశముంది.ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే క్రమంలో భాగంగా ప్రభుత్వం జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి పథకాన్ని(ఎస్‌ఆర్‌డీపీ)చేపట్టి నగర రోడ్లను సిగ్నల్ ఫ్రీ కారిడార్లుగా తీర్చిదిద్దుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రూ. 3200కోట్లతో 19ప్రాంతాల్లో పనులు చేపట్టారు. ఇందులో మొట్టమొదటి ప్రాజెక్టైన అయ్యప్ప సొసైటీ జంక్షన్ అండర్‌పాస్ అందుబాటులోకి రాగా బుధవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. కాగా,మిగిలిన వాటితోపాటు కొత్తగా ప్రతిపాదిస్తున్న మరికొన్ని ఫ్లైఓవర్లను వచ్చే ఏడాది డిసెంబర్ లోగా అందుబాటులోకి తేనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఎటువంటి అవాంతరాలు రాకుండా అన్నీ సవ్యంగా సాగితే కింద పేర్కొన్న విధంగా 22ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయని చెప్పవచ్చు. ప్రాజెక్టులు, వాటిని పూర్తిచేసేందుకు నిర్ధేశించిన లక్ష్యాలు ఇలా ఉన్నాయి.


ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్, మహేందర్‌రెడ్డి, మేయర్ రామ్మోహన్

రెండేళ్లలో..

22 ఫ్లైఓవర్లు.. అండర్‌పాస్‌లు

ఎస్‌ఆర్‌డీపీ లక్ష్యాలను ప్రకటించిన మంత్రి కేటీఆర్

వీటితో ట్రాఫిక్ ఇక్కట్లకు స్వస్తి





వెస్ట్‌జోన్ పరిధిలో..

ఫ్లైఓవర్/అండర్‌పాస్	పూర్తి
మైండ్‌స్పేస్ అండర్‌పాస్	మార్చి-2018
మైండ్‌స్పేస్ ఫ్లైఓవర్	జూన్-2018
బయోడైవర్సిటీ ఫ్లైఓవర్	మార్చి-2019
రాజీవ్‌గాంధీ విగ్రహం ఫ్లైఓవర్	డిసెంబర్-2018

ఎల్బీ నగర్ కారిడార్ (రూ. 448కోట్లు)

ప్రాజెక్టు	పూర్తి
చింతలకుంట అండర్‌పాస్	మార్చి-2018
కామినేని ఎల్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	జూన్-2018
ఎల్బీనగర్ ఎల్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	సెప్టెంబర్-2018
ఎల్బీనగర్ ఎల్‌హెచ్‌ఎస్ అండర్‌పాస్	డిసెంబర్- 2018
బైరామల్‌గూడ ఎల్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	మార్చి-2019
ఎల్బీనగర్ ఆర్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	మార్చి-2019
కామినేని ఆర్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	మార్చి-2019

ప్రాజెక్టు	వ్యయం(కోట్లలో)	పూర్తి
దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి	184	మార్చి-2019
రోడ్ నెం-45ఎలివేటెడ్ కారిడార్	150	మార్చి-2019
షేక్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్	333	జూన్-2019
కొత్తగూడ గ్రేడ్ సెపరేటర్	265	జూన్- 2019
బాలానగర్ గ్రేడ్ సెపరేటర్	387	సెప్టెంబర్-2019
ఒవైసీ హాస్పిటల్-బహదూర్‌పుర	132	జూన్- 2019

మంజూరు కావాల్సిన రూ. 2900కోట్ల ప్రాజెక్టులు

ప్రాజెక్టు	వ్యయం(కోట్ల)	పూర్తి
ఇందిరాపార్కు-వీఎస్‌టీ ఎలివేటెడ్ కారిడార్	426	సెప్టెంబర్-2019
సైబర్‌టవర్స్ ఎలివేటెడ్ రోటరీ	225	సెప్టెంబర్-2019
శిల్పా లేఅవుట్-గచ్చిబౌలి ఫ్లైఓవర్	330	డిసెంబర్-2019
అంబర్‌పేట్ ఛే నెంబర్ ఫ్లైఓవర్	270	సెప్టెంబర్-2019
ఖాజాగూడ టన్నెల్, ఎలివేటెడ్ కారిడార్	1500	డిసెంబర్-2019

ఇంటింటికీ తిరిగి చెక్కులు పంపిణీ

అడ్డగుట్టలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పద్మారావు

అడ్డగుట్ట : అడ్డగుట్ట డివిజన్ పరిధిలో మంజూరైన 13 కళ్యాణలక్ష్మి చెక్కులను, 1 బీమా చెక్కును తిరిగి బుధవారం మంత్రి పద్మారావు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి పేదవాడి ఇంట్లో జరిగే పెళ్లికి ప్రభుత్వ కానుకగా రూ. 75 వేల రూపాయలను అందించడం జరుగుతుందని, లబ్ధిదారులు ఎక్కడికి తిరగకుండా తామే స్వయంగా వారికి చెక్కులు అందిస్తున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కొత్త విధానానికి శ్రీకారం చుట్టిన ఘనత టిఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు. ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన టిఆర్‌ఎస్ కార్యకర్త నాగరాజు కుటుంబానికి 2 లక్షల బీమా చెక్కును ఆయన భార్య పద్మకు అందజేశారు.


మారేడ్‌పల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట చెక్కు అందజేస్తున్న మంత్రి పద్మారావు



హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో..

టెక్నాలజీ ఫ్యూజన్

నేరాలు జరగకుండా అరికట్టడమే లక్ష్యం..

ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్‌కు ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్లు (సీసీసీ)

ప్రతి అంశంపై విశ్లేషణ.. క్షేత్రస్థాయికి సూచనలు

నగరంలోని సీసీ కెమెరాలు సీసీసీకి అనుసంధానం

ప్రతి నేరస్తుడి కదలికలపై నిఘా..

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ పోలీసులు టెక్నాలజీలో మరో మైలురాయికి చేరుకున్నారు. నేరం జరిగిన తరువాత దానిని దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవడం ఒక ఎత్తైతే.. అసలు నేరం జరగకుండా చేయడం మరో ఎత్తు. ఇప్పుడు హైదరాబాద్ పోలీసులు టెక్నాలజీని ఉపయోగించి నేరం జరగకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఇప్పుడు నేర నియంత్రణ, నేరాల ఛేదన, ట్రాఫిక్‌లో నిబంధనల ఉల్లంఘనలు, ప్రమాదాల నివారణ, క్షేత్ర స్థాయి పర్యవేక్షణ అంతా కమిషనరేట్ కార్యాలయం నుంచి టెక్నాలజీ పరంగా కొనసాగనుంది. ఇందులో భాగంగానే కమిషనరేట్ కార్యాలయంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన రెండు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను డీజీపీ మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ పోలీసులు మంగళవారం ప్రారంభించారు. ఇప్పటి వరకు వేర్వేరు విభాగాలుగా కొనసాగిన సాంకేతిక పరమైన అంశాలన్నీ ఒకే చోట నుంచి నిర్వహిస్తూ ఈ కేంద్రాలను టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లుగా నామకరణం చేశారు. ట్రాఫిక్ విభాగానికి ఒకటి, శాంతి భద్రతల విభాగానికి మరో టెక్నాలజీ ఫ్యూజన్‌ను ఏర్పాటు చేశారు. డాటా ఎనలటిక్స్ అనేది పోలీసులకు ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నది.. అది అన్ని విధాలుగా పోలీసులకు ఉపయోగపడనుంది. ప్రతి అంశంలో డాటాను సమకూర్చుకొని ఎప్పటికప్పుడు విశ్లేషణ చేస్తూ అందుకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకోనున్నారు. ఈ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లలో అత్యాధునిక సాఫ్ట్‌వేర్లతో డాటా ఎనలటిక్స్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీసులు బిగ్ డాటా ఎనలటిక్స్ కేంద్రాన్నే నిర్వహిస్తున్నారు. లక్షలాది వీడియోలు, ఫొటోలు ఇప్పటికే హైదరాబాద్ పోలీసుల వద్ద డాటా బేస్‌లో నిక్షిప్తమై ఉంది. హైదరాబాద్‌లో ఇప్పటికే నేను సైతం, కమ్యూనిటి పోలీసింగ్ విధానంలో రెండున్నర లక్షలకుపైగా సీసీ కెమెరాలు ఏర్పాటయ్యాయి. కమ్యూనిటీ సీసీ కెమెరాలను కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లకు అనుసంధానం చేశారు. పోలీస్‌స్టేషన్, జోన్, మెయిన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేశారు. నగరవ్యాప్తంగా ఉండే సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలోని సిబ్బందికి ఎప్పటికప్పుడు ఈ టెక్నాలజీ కేంద్రం నుంచి సీసీసీ సిబ్బంది సూచనలిస్తుంటారు.

అమలుచేయనున్న టెక్నాలజీ ఇదే..

బంజారాహిల్స్ రోడ్డు నెం.12లో 20 అంతస్తుల కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్(సీసీసీ)ను నిర్మిస్తున్నారు. దీనిని ఈ ఏడాది చివరినాటికి ప్రారంభించే లక్ష్యంతో పనులను శరవేగంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే 12 అంతస్తుల నిర్మాణం కూడా పూర్తయ్యింది. అయితే సీసీసీలో ఏర్పాటు చేసే టెక్నాలజీపై ఇప్పటికే పోలీసులు అధ్యయనం చేశారు. అందుకు తగ్గట్టుగానే హైదరాబాద్‌లో టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. దీనికి మరింత అధునికతను జోడించి ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లలో వాడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ కమిషనరేట్‌లోని టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లలో ఉపయోగిస్తున్న టెక్నాలజీ మాదిరిగానే కొత్తగా అందుబాటులోకి రానున్న ప్రధాన సీసీసీలోను ఏర్పాటు చేయనున్నారు. దీనిని పైలట్ ప్రాజెక్ట్‌గా హైదరాబాద్‌లో అమలు చేస్తున్నారు. సీసీసీ భవన నిర్మాణం పూర్తయ్యే వరకూ సమాంతరంగా టెక్నాలజీని అభివృద్ధి చేసి టెక్నాలజీతో రాష్ట్ర పోలీసు సేవలన్నీ ఒకే గొడుగు కిందకు తేనున్నారు.



ఫేసియల్ రికగ్నిషన్ వింగ్‌ను ప్రారంభిస్తున్న పోలీసు కమిషనర్ వీవీ శ్రీనివాసరావు

టెక్నాలజీ ఫ్యూజన్‌లో ఏముంటాయంటే..

క్రైమ్ అండ్ క్రిమినల్ డాటా

క్రైమ్ అండ్ క్రిమినల్ డాటాను ఒకే చోటకు తెచ్చారు. ఇందులో నేరాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన వివరాలను క్రైమ్ డాటాను విశ్లేషిస్తూ తగిన చర్యలు తీసుకుంటారు. దేశ వ్యాప్తంగా ఉన్న నేరస్తుల డాటాను, ఎప్పటికప్పుడు అరెస్టయ్యే వివిధ నేరాలకు సంబంధించిన నేరస్తుల వివరాలను డాటాబేస్‌లో నిక్షిప్తం చేశారు. ఒక నేరం జరిగిందంటే.. అది ఎవరు చేసి ఉంటారు.. అలాంటివి గతంలో ఎక్కడ జరిగాయి అనే అంశాలను విశ్లేషిస్తూ క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేసే అధికారికి పూర్తి సమాచారాన్ని అందిస్తారు.



డయల్ 100, హాక్ ఐ

డయల్ 100 నుంచి వచ్చే ఫిర్యాదులు, హాక్‌ఐ నుంచి వచ్చే ఫిర్యాదులు, మహిళల సురక్షితమైన ప్రయాణం కోసం ఎస్‌ఓఎస్ బటన్‌ను ఉయోగించుకునే వారు, ప్రజల సూచనలు, సలహాలు ఇవన్నీ ఒకే విభాగం సిబ్బంది పరిశీలిస్తూ వాటిని ఆయా పోలీస్ స్టేషన్లకు చేరవేసి, వాటి పురోగతిని పరిశీలిస్తుంటారు.



ఇన్వెస్టిగేషన్ అనాలసిస్

కేసుల దర్యాప్తుకు సంబంధించిన విశ్లేషణ, నేరస్తులకు ఏ కేసులో శిక్ష పడింది, ఏ కేసులో పడలేదు, అందుకు గల కారణాలు తదితర అంశాలను ఇక్కడ పరిశీలించి డాటాను ఒక చోటకు చేర్చి దర్యాప్తు అధికారులకు అందిస్తారు.



ట్రాఫిక్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్

నగరంలో ట్రాఫిక్ నిబంధనలను పాటించని వారిపై ఇప్పుడు పూర్తి స్థాయి సీసీ కెమెరాల నిఘా ఉంటుంది. నిబంధనలు పాటించని వారికి వెంటనే చలాన్ పడుతుంది. మరో పక్క ట్రాఫిక్ రద్దీ ఎక్కడుంది, రద్దీకి గల కారణాలను ఎప్పటికప్పు సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తూ క్షేత్ర స్థాయి సిబ్బందికి ఇక్కడి నుంచి సూచనలు సలహాలు ఇస్తారు, దాంతో పాటు ట్రాఫిక్ అలర్ట్స్‌ను సోషల్‌మీడియా ద్వారా వాహనదారులకు చేరవేస్తారు, నగరంలోని అన్ని కూడళ్లలోని సీసీ కెమెరాలు, ప్రధాన రహదారులలోని కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఈ కేంద్రానికి అనుసంధానమై ఉంటాయి. మున్ముందు రాబోతున్న ఐటీఎంఎస్(ఇంటలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్), నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ కెమెరాలు ఈ కేంద్రానికి అనుసంధానమై ఉంటాయి. ప్రతి అంశం ఇక్కడ నిక్షిప్తమై ఉంటుంది. కేసుల దర్యాప్తునకు ఇక్కడి నుంచి ఏదైనా సమాచారం కావాలంటే క్షణాలలో అందుతుంది.



సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్

ఇప్పుడు సోషల్‌మీడియా కీలక భూమిక పోషిస్తున్నది. దీనిపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుంది. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, పుకార్లు, అపోహలు ఇలా శాంతిభద్రతలకు విఘాతం కల్గించే అంశాలు దావానంలా సోషల్‌మీడియా ద్వారా వ్యాపిస్తుంటాయి. ఇలాంటి వాటిపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుంది. దాంతో పాటు సోషల్‌మీడియా ద్వారా పోలీసులకు వచ్చే ఫిర్యాదులు, సలహాలు, సూచనలు ఈ విభాగం పరిశీలిస్తుంది.





రోడ్డు ప్రమాదాలు

రోడ్డు ప్రమాదాలు ఎక్కడ జరుగుతున్నాయి, వాటి నివారణకు చర్యలు, ఎందుకు జరుగుతున్నాయి, ప్రమాదాల నివారణకు చర్యలు ప్రతి అంశానికి సంబంధించిన విశ్లేషణ ఇక్కడ జరుగుతుంది.

ఫేషియల్ రికగ్నైజేషన్ యూనిట్

పోలీసుల వద్ద దేశ వ్యాప్తంగా నేరస్తుల డాటా ఉంది. వారి ఫొటోలు డాటాబేస్‌లో నిక్షిప్తమయ్యాయి. ఫేషియల్ రికగ్నైజేషన్ కెమెరాలు ప్రతి ఒక్కరి ముఖాలను గుర్తిస్తాయి, పోలీసుల డాటాబేస్‌లో ఉన్న ఫొటోలతో పోల్చుకొని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు సమాచారం ఇస్తాయి. నగరంలోకి వచ్చిపోయే ప్రధాన మార్గాలు, రద్దీ ప్రాంతాలలో ఎక్కువగా ఈ కెమెరాలను ఉపయోగిస్తారు. కెమెరాలలో డాటాబేస్‌లో ఉన్న నిందితుల ఫొటోలతో సరిపోలడం, దాదాపు అలాంటి ముఖ కవళికలు ఉన్నట్లు సాఫ్ట్‌వేర్ గుర్తిస్తే స్థానిక పోలీసులు అప్రమత్తమై నిందితులను పట్టుకుంటారు.



పెట్రోల్ వాహనాల ట్రాకింగ్ డాటా

క్షేత్రస్థాయిలో ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సెక్టార్ల వారీగా తిరిగే పెట్రోలింగ్ వాహనాలకు సంబంధించిన సమగ్ర సమాచారం, అవి ఏ సమయంలో ఎక్కడున్నాయి, ఎక్కడక్కెడ తిరగడంతో నేరాలు నివారణ అవుతున్నాయి.. ఎక్కడ తిరగకపోవడంతో నేరాలు జరుగుతున్నాయనే విషయాలను ఎప్పటికప్పుడు గమనించే సూక్ష్మ పరిశీలన ఇక్కడ ఉంటుంది.



సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : వచ్చే ఏడాది డిసెంబర్‌నాటికి ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు కలిపి మొత్తం 22ప్రాజెక్టులను దశలవారీగా అందుబాటులోకి తేనున్నారు. ఈ మేరకు అధికారులకు లక్ష్యనిర్ధారణ చేసిన మంత్రి కేటీఆర్ ఆ వివరాలను బుధవారం ప్రకటించారు. ఇవి అందుబాటులోకి వస్తే నగరంలో చాలా వరకు ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కారమయ్యే అవకాశముంది.ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే క్రమంలో భాగంగా ప్రభుత్వం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి పథకాన్ని(ఎస్ఆర్‌డీపీ)చేపట్టి నగర రోడ్లను సిగ్నల్ ఫ్రీ కారిడార్లుగా తీర్చిదిద్దుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రూ. 3200కోట్లతో 19ప్రాంతాల్లో పనులు చేపట్టారు. ఇందులో మొట్టమొదటి ప్రాజెక్టైన అయ్యప్ప సొసైటీ జంక్షన్ అండర్‌పాస్ అందుబాటులోకి రాగా బుధవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. కాగా,మిగిలిన వాటితోపాటు కొత్తగా ప్రతిపాదిస్తున్న మరికొన్ని ఫ్లైఓవర్లను వచ్చే ఏడాది డిసెంబర్ లోగా అందుబాటులోకి తేనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఎటువంటి అవాంతరాలు రాకుండా అన్నీ సవ్యంగా సాగితే కింద పేర్కొన్న విధంగా 22ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయని చెప్పవచ్చు. ప్రాజెక్టులు, వాటిని పూర్తిచేసేందుకు నిర్ధేశించిన లక్ష్యాలు ఇలా ఉన్నాయి.




ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్, మహేందర్‌రెడ్డి, మేయర్ రామ్మోహన్

రెండేళ్లలో.. 22 ఫ్లైఓవర్లు.. అండర్‌పాస్‌లు

ఎస్ఆర్‌డీపీ లక్ష్యాలను ప్రకటించిన మంత్రి కేటీఆర్

వీటితో ట్రాఫిక్ ఇక్కట్లకు స్వస్తి





వెస్ట్‌జోన్ పరిధిలో..		
ఫ్లైఓవర్/అండర్‌పాస్	పూర్తి	
మైండ్‌స్పేస్ అండర్‌పాస్	మార్చి-2018	
మైండ్‌స్పేస్ ఫ్లైఓవర్	జూన్-2018	
బయోడైవర్సిటీ ఫ్లైఓవర్	మార్చి-2019	
రాజీవ్‌గాంధీ విగ్రహం ఫ్లైఓవర్	డిసెంబర్-2018	
ఎల్బీ నగర్ కారిడార్ (రూ. 448కోట్లు)		
ప్రాజెక్టు	**పూర్తి**	
చింతలకుంట అండర్‌పాస్	మార్చి-2018	
కామినేని ఎల్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	జూన్-2018	
ఎల్బీనగర్ ఎల్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	సెప్టెంబర్-2018	
ఎల్బీనగర్ ఎల్‌హెచ్‌ఎస్ అండర్‌పాస్	డిసెంబర్- 2018	
బైరామల్‌గూడ ఎల్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	మార్చి-2019	
ఎల్బీనగర్ ఆర్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	మార్చి-2019	
కామినేని ఆర్‌హెచ్‌ఎస్ ఫ్లైఓవర్	మార్చి-2019	
ప్రాజెక్టు	**వ్యయం(కోట్లలో)**	**పూర్తి**
దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి	184	మార్చి-2019
రోడ్ నెం-45ఎలివేటెడ్ కారిడార్	150	మార్చి-2019
షేక్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్	333	జూన్-2019
కొత్తగూడ గ్రేడ్ సెపరేటర్	265	జూన్- 2019
బాలానగర్ గ్రేడ్ సెపరేటర్	387	సెప్టెంబర్-2019
ఒవైసీ హాస్పిటల్-బహదూర్‌పుర	132	జూన్- 2019
మంజూరు కావాల్సిన రూ. 2900కోట్ల ప్రాజెక్టులు		
ప్రాజెక్టు	**వ్యయం(కోట్ల)**	**పూర్తి**
ఇందిరాపార్కు-వీఎస్‌టీ ఎలివేటెడ్ కారిడార్	426	సెప్టెంబర్-2019
సైబర్‌టవర్స్ ఎలివేటెడ్ రోటరీ	225	సెప్టెంబర్-2019
శిల్పా లేఅవుట్-గచ్చిబౌలి ఫ్లైఓవర్	330	డిసెంబర్-2019
అంబర్‌పేట్ ఛే నెంబర్ ఫ్లైఓవర్	270	సెప్టెంబర్-2019
ఖాజాగూడ టన్నెల్, ఎలివేటెడ్ కారిడార్	1500	డిసెంబర్-2019

ఇంటింటికీ తిరిగి చెక్కులు పంపిణీ

అడ్డగుట్టలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పద్మారావు

అడ్డగుట్ట : అడ్డగుట్ట డివిజన్ పరిధిలో మంజూరైన 13 కళ్యాణలక్ష్మి చెక్కులను, 1 బీమా చెక్కును తిరిగి బుధవారం మంత్రి పద్మారావు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి పేదవాడి ఇంట్లో జరిగే పెళ్లికి ప్రభుత్వ కానుకగా రూ. 75 వేల రూపాయలను అందించడం జరుగుతుందని, లబ్ధిదారులు ఎక్కడికి తిరగకుండా తామే స్వయంగా వారికి చెక్కులు అందిస్తున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కొత్త విధానానికి శ్రీకారం చుట్టిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు. ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన టిఆర్ఎస్ కార్యకర్త నాగరాజు కుటుంబానికి 2 లక్షల బీమా చెక్కును ఆయన భార్య పద్మకు అందజేశారు.



మారేడ్‌పల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట చెక్కు అందజేస్తున్న మంత్రి పద్మారావు

ఆదర్శ ప్రాయురాలు సావిత్రిబాయి పూలే



కడ్తాల్: సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ హోంమంత్రి సబితారెడ్డి, నాయకులు



కడ్తాల్: సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

ఆమనగల్లు, నమస్తే తెలంగాణ/కడ్తాల్/తలకొండపలి/మాడ్గుల: దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలు మహాత్మా సావిత్రిబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకొని ఆమనగల్లు బ్లాక్ మండలాల్లో ఆమెకు ఘన నివాళులర్పించారు. స్వేరో ఆమనగల్లు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బహుజనుల విద్య కోసం, మహిళల అభివృద్ధికి సావిత్రిబాయి చేసిన సేవలు ప్రపంచానికే ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాములమ్మ, శంకర్, మల్లేశ్, అల్లాజీ, జంగయ్య, స్వేరో మండలాధ్యక్షుడు బాల్‌రాజ్ పాల్గొన్నారు.

కడ్తాల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నాయకులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల బీసీ సంఘం అధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేశ్ మాట్లాడుతూ.. మహిళలకు విధిగా విద్యను అందించడంతోపాటు, వారి హక్కులపై పోరాటాలు చేసిన సావిత్రిబాయిని మహిళలందరూ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. బాల్యా వివాహాలను నిర్మూలించాలని ఆమె చేసిన ఉద్యమాలు చిరస్మరణీయని పేర్కొన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ హోంమంత్రి సబితారెడ్డి పాల్గొన్నారు. ముద్విన్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పద్మ, బీసీ సంఘం ఉపాధ్యక్షులు చందోజీ, మల్లేశ్‌గౌడ్, శంకర్, శ్రీకాంత్, రాజేందర్‌గౌడ్, రాజేశ్, పాండు, చంద్రశేఖర్, టీల్లు రమేశ్, మణికిరణ్, ఆయా గ్రామాల్లోని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కడ్తాల్: విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు

విద్యార్థినులకు బహుమతుల ప్రదానం

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థినులకు బుధవారం నిర్వహించిన జయంతి కార్యక్రమంలో బహుమతులను అందించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం పద్మను విద్యార్థి సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో మహేశ్, శ్రీనివాస్, మహేందర్, భానుకిరణ్, వెంకటరమణ షాబ్బుద్దీన్, అరుణ్, కుమార్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తలకొండపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం, ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీదేవి, నాయకులు రఘురాములు, బాలకృష్ణ, పెంటయ్య, వెంకటేశ్, రాములు, జంగయ్య, గణేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామ కూడలీలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు శంకర్, యుగేంద్రాచారి, ప్రవీణ్‌గౌడ్, నరేశ్, జగన్, శ్రీశైలం, దళపతి, సలీం, కిరణ్ పాల్గొన్నారు.



మాడ్గుల: ఇర్విన్‌లో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేస్తున్న నాయకులు

విద్యార్థులను అన్ని రంగాల్లో ఆదుకుంటున్న ప్రభుత్వం

మధ్యాహ్న భోజన తనిఖీ చేసిన లేమూరు సర్పంచ్ గణేష్



పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్

కందుకూరు, జనవరి3: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రభుత్వం ఆదుకుంటున్నట్లు లేమూరు సర్పంచ్ ఢిల్లీ గణేశ్ తెలిపారు. బుధవారం ఆయన జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని పెడుతున్నారని అని ప్రశ్నించారు. ఈ విషయంలో సక్రమంగా విద్యార్థులకు భోజనం పెట్టాలని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు విద్యార్థులకు ప్రభుత్వం సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోని మంచిగా విద్యాను అభ్యసించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుంధతి, మండల యుటీఎఫ్ అధ్యక్షుడు కల్లేశ్, ఉపాధ్యాయులు వెంకటేశ్, సత్యనారాయణ, నాయకులు పాండుగౌడ్ పాల్గొన్నారు.

ఈ నెల 6న జిల్లా స్థాయి క్రీడా పోటీలు

కందుకూరు, జనవరి 3 : ఈ నెల 6వ తేదీన నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల వాలంటీరు సామ సురేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బ్లాక్ లేవల్‌లో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, రన్నింగ్, పోటీల్లో విజయం సాధించిన జట్లకు ఫైనల్ పోటీలను నిర్వహిస్తామని చెప్పారు.ఈ పోటీలను మండల పరిధిలోని నేదునూరు నేదునూరు ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలను ప్రారంభించడానికి నెహ్రూ యువకేంద్రం జాతీయ వైస్ చైర్మన్ పేరాల శేఖర్‌జీ, మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిలు వస్తున్నట్లు తెలిపారు. అందుకోసం ఆయా బ్లాక్ లేవల్‌లో నిర్వహించిన పోటీల్లో విజయం సాధించిన జట్లు సకాలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



ఆమనగల్లు: వితాయపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న డాక్టర్ విజయ్‌కుమార్

ఆమనగల్లు: పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించి టీకాలు వేయించాలని పశువైద్యుడు విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం చంద్రాన్‌పల్లి, పెంటతండాలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ప్రతీ రైతు తమ పాడి పశువులకు తప్పనిసరిగా మందులు వేయించి రోగాలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. 493 ఆవులకు, 78 బర్రెలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది హరీశ్, రమేశ్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్: మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామంలో పశువులకు, బుధవారం గాలికుంటు నివారణకు టీకాలు వేశారు. గ్రామంలో 190 పశువులకు టీకాలను వేసిన్నట్లు పశువైద్యుడు మల్లేశ్ తెలిపారు. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలని, ఇందులో గాలికుంటు వ్యాధి అతి ప్రమాదకరమైనదని, ప్రతి పశువుకు టీకాలు తప్పనిసారిగా ఇప్పించాలని ఆయన తెలిపారు. గురువారం చరికొండ గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు అందిస్తామని, రైతులు తమ పశువులతో అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది బురాన్, అఫ్సర్, భీక్యానాయక్, వాల్యా, శ్రీశైలం, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రత్యేక కృషి : సర్పంచ్ శేఖర్‌గౌడ్



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ శేఖర్‌గౌడ్

కడ్తాల్: గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని మైసిగండి సర్పంచ్ మాదారం శేఖర్‌గౌడ్ అన్నారు. బుధవారం మైసిగండి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను ప్రజలు సభాదృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంతోపాటు తండాల్లో మౌలిక సదుపాయాలను అందించడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యం, వార్డు సభ్యులు రుక్కా, యాదమ్మ, మోత్యానాయక్, నాయకులు కృష్ణానాయక్, రాజ్‌కుమార్, అనిల్, రాజు, శంకర్, పంచాయతీ సిబ్బంది రాజు, తార్యా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఇంటింటికీ ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

- జడ్పీటీసీ నర్సింహ



గ్రామసభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ నర్సింహ

తలకొండపల్లి: గ్రామంలో ఇంటింటికీ ఇంకుడు గుంత నిర్మించుకొని గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని జడ్పీటీసీ నర్సింహ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ నిర్మల అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో మురుగు కాల్వలు శుభ్రపరచాలని, వీధిలైట్లు, తాగునీటి సమస్యను తీర్చాలని గ్రామస్తులు కోరారు. జడ్పీటీసీ నర్సింహ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత తప్పనిసరిగా నిర్మించుకోవాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సహకారంతో పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జంగయ్య, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఉపసర్పంచ్ యాదయ్య, వార్డుసభ్యులు మల్లమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీలకు శ్మశానవాటిక నిర్మించాలి

- తహసీల్దార్ పాండుకు ఇర్విన్ గ్రామస్తుల వినతి

మాడ్గుల: మండలంలోని ఇర్విన్ గ్రామంలో ఎస్సీ(మాల)లకు శ్మశానవాటికను నిర్మించాలని ఆ గ్రామ మాలలు సదానంద్‌తో కలిసి తహసీల్దార్ పాండుకు బుధవారం తహసీల్దార్ కార్యాయలంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సదానంద్ మాట్లాడుతూ.. గ్రామంలో ఎస్సీ మాలలకు శ్మశానవాటిక లేనందున అంతిమసంస్కారాల నిర్వహణకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీను, శేఖర్, సురేందర్, భాస్కర్, రాజు, సురేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ పాండుకు వినతి పత్రం ఇస్తున్న సదానంద్, ఇర్విన్ గ్రామస్తులు

షాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో

సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ

★ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య, టఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క తదితరులు



సావిత్రిబాయిపూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, టఫ్ అధ్యక్షురాలు విమలక్క, ఎంపీపీ జ్యోతి, జడ్పీటీసీ లక్ష్మి, సహకార సంఘం అధ్యక్షుడు అవినాశ్‌రెడ్డి

షాబాద్: రాష్ట్రంలో ఉన్న మహిళల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం షాబాద్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి జయంతి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని టఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క, ఎంపీపీ పట్నంశెట్టి జ్యోతి, జడ్పీటీసీ జడల లక్ష్మి, సహకార సంఘం చైర్మన్ పట్నం అవినాశ్‌రెడ్డి, సర్పంచ్ కల్వకోల్ వెంకట్‌యాదవ్, ప్రొఫెసర్ ఖాసీంతో కలిసి ఎమ్మెల్యే యాదయ్య ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రీబాయి పూలే పాఠశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు చదువు నేర్పిందని తెలిపారు. ప్రతీ ఆడపిల్ల చదువు నేర్చుకోవాలనే ఉద్దేశంతో జ్యోతిరావుపూలే తన భార్య సావిత్రిబాయిపూలేను ప్రోత్సహించినట్లు చెప్పారు. రాష్ట్రంలో బాలికల కోసం ప్రత్యేకంగా సీఎం కేసీఆర్ రెసిడెన్సియల్ పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పడం జరుగుతున్నదన్నారు. ఉపాధ్యాయులంతా చదువులతల్లి సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. టఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క మాట్లాడుతూ.. సమాజం కోసం ప్రత్యేకంగా పాఠశాల నెలకొల్పి విద్యార్థులకు చదువు నేర్పిన సావిత్రిబాయిపూలే దేశానికే ఆదర్శమని చెప్పారు. ప్రతి ఒక్కరూ సమాజం గురించి ఆలోచిస్తూ బాగా చదువుకుని ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం అరుణోదయ కళాకారులు ఆటపాటలతో అలరించారు. విద్యార్థినులు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పద్మావతి, టఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీంభరత్, జిల్లా కార్యదర్శి నారాయణదాస్, రైతు కూలీపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డి, ఎంఈఓ గోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీలక్ష్మి, దళిత రత్న అవార్డు గ్రహీత ప్రభాకర్, శివరాములు, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అయూబ్, సర్పంచ్‌లు సత్యనారాయణ, చిన్నయ్య, విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు మహేష్, రవి, శ్రీను, ఆంజనేయులు, జంగయ్య, వికాస్, పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్‌కుమార్‌యాదవ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు బందయ్య, లక్ష్మణ్, విశ్రాంత ఉపాధ్యాయులున్నారు.



కార్యక్రమంలో విద్యార్థినుల నృత్య ప్రదర్శన

'కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి'



కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ కృష్ణతో మాట్లాడుతున్న మాదాసి కుర్వ సంఘం నాయకులు

షాద్‌నగర్‌టౌన్: జాతీయ ఎస్సీ కమిషన్ 1268 ప్రకారం మాదాసి కుర్వలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలని మాదాసి కుర్వ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రంగన్న అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా కార్యక్రమానికి బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాదాసి కుర్వల ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల కోసం 11 నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నా వారికి ఇప్పటివరకు పత్రాలను జారీ చేయకపోవడం దారుణమన్నారు. మాదాసి కుర్వలకు ఇచ్చిన బీసీ కుల ధ్రువీకరణ పత్రాలను తిరిగి తీసుకుని వాటి స్థానంలో ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలని ఆయన కోరారు. 29రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. పత్రాలు జారీ చేసే వరకు రిలే నిరాహార దీక్ష కొనసాగుతుందన్నారు. అనంతరం పత్రాలను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ కృష్ణను కోరారు. కార్యక్రమంలో మాదాసి కుర్వ సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు విజయ్, సభ్యులు సంతోష్, నవీన్, వెంకటేష్, జగన్, సత్తయ్య, మహేందర్, నర్సింహులు, రామకృష్ణ, విష్ణు, బాలరాజు, శ్రీశైలం, చెన్నయ్య, రమేష్, బీరప్ప, మల్లేష్, మహేష్, రాంచంద్రయ్య, శంకరయ్య పాల్గొన్నారు.



ఎంపీడీఓ సుభాషిణికి వినతిపత్రం అందిస్తున్న ప్రజలు

రోడ్డు బాగు చేయాలని వినతి

మొయినాబాద్: మొయినాబాద్‌లో హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై మురుగు నీరు నిలిచి అధ్వానంగా మారిందని దానిని బాగుచేయించాలని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఎంపీడీవో సుభాషిణికి వినతి పత్రం అందజేశారు. పెద్దమంగళారం గ్రామానికి వెళ్లే దారిలో, మొయినాబాద్‌లో మురుగునీరు నిలువడం వల్ల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. చిలుకూరు గ్రామపంచాయతీ పరిధిలోని శివనగర్‌లో వెలసిన ఇండ్ల మురుగు నీరు రోడ్డు మీదకు వచ్చి నిలుస్తున్నాయని తెలిపారు. మొయినాబాద్‌లో హైదరాబాద్ -బీజాపూర్ జాతీయ రహదారని తవ్వి వదిలేశారని, దానిని పట్టించుకునే నాథుడే కరువయ్యారని.. రోడ్డును బాగు చేయించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాదయ్య, వైసీపీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, కృష్ణ ఉన్నారు.

కలెక్టర్ రఘునందన్‌రావుకు కార్యదర్శిగా ఉద్యోగోన్నతి

(మొదటిపేజీ తరువాయి)

బాధ్యతలు నిర్వరిస్తున్నారు. సమైక్య రాష్ట్రంలో ఆయన కృష్ణా జిల్లా కలెక్టర్‌గా పని చేశారు. సమర్థవంతమైన ఐఏఎస్ అధికారిగా పేరున్న రఘునందన్‌రావును తెలంగాణ రాష్ట్రానికి రాగానే, సీఎం కేసీఆర్ కీలకమైన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ బాధ్యతలను అప్పగించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా పాలనా వ్యవస్థను సమర్థవంతంగా ముందుకు నడిపిస్తూ ఆయన ప్రజల్లో మంచి పేరును తెచ్చుకున్నారు. కాగా.. కార్యదర్శి హోదాలో ఉన్న ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం ఆయా శాఖలకు కమిషనర్, సెక్రటరీ, డైరెక్టర్‌గా నియమించేందుకు వీలుంటుంది.

నేడు గణిత ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ

షాద్‌నగర్‌టౌన్: తెలంగాణ గణిత ఫోరం నూతన సంవత్సర ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం మధ్యాహ్నం 4గంటలకు పట్టణంలోని సాయికంటి దవాఖాన ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు డివిజన్ అధ్యక్షుడు నర్సింహులు, ప్రధాన కార్యదర్శి గణేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరవుతున్నట్లు తెలిపారు.

నేడు జీఓ 111పై అఖిలపక్ష సమావేశం

మొయినాబాద్ : 84 గ్రామాల ప్రజలకు గుదిబండగా మారిన జీఓ 111కు వ్యతిరేకంగా చేపట్టనున్న ఉద్యమ కార్యాచరణపై సమీక్షించేందుకు పార్టీలకు అతీతంగా అన్ని పక్షాలతో గురువారం సమావేశం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్త నర్సింహారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఉదయం 10 గంటలకు మొయినాబాద్‌లోని అంజనాదేవి గార్డెన్‌లో సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశానికి కార్తీక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి హాజరవుతారని చెప్పారు. జీఓ 111 పరిధిలోని మండలాల ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు సమావేశానికి రావాలని ఆయన కోరారు.

రెండో రోజూ మండల సర్వసభ్య సమావేశం వాయిదా

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం బుధవారం కూడా ఎంపీటీసీ సభ్యుల కోరం లేనందున వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ రాధ తెలిపారు. మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఉన్నా ఎంపీటీసీ సభ్యులు రానందున వాయిదా వేశామని ఆమె తెలిపారు.





గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి

- చర్లపటేల్‌గూడ గ్రామసభలో సర్పంచ్ గణేశ్

ఇబ్రహీంపట్నంరూరల్: గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే ప్రత్యేక నిధులు కేటాయించి పరిష్కరిస్తున్నట్లు సర్పంచ్ కాళ్లె గణేశ్ తెలిపారు. మండల పరిధిలోని చర్లపటేల్‌గూడలో బుధవారం నిర్వహించిన గ్రామసభకు సర్పంచ్ హాజరై మాట్లాడారు. గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్ది మండలంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలన్నారు. ఇప్పటికే గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, తాగునీరు వంటి సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దినందున గ్రామంలోని ఏఒక్క విద్యార్థి ఇతర ప్రాంతాలకు విద్య కోసం వెళ్లే అవసరం లేకుండా పోయిందన్నారు. గ్రామస్తులు గ్రామాభివృద్ధికి కూడా సహకరించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయమ్మ, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎల్ -వ్యాడ్‌తో..గుండెకు శస్త్రచికిత్స

- అపోలోలో 70ఏళ్ల వృద్ధుడికి అరుదైన ఆపరేషన్
- ఎల్ -వ్యాడ్ హార్ట్ మేట్ 3 విధానంలో ఇంప్లాంట్



వివరాలు వెల్లడిస్తున్న అపోలో వైద్యులు

నమస్తే తెలంగాణ-సిటీబ్యూరో: నగరంలోని హైదర్‌గూడ అపోలో దవాఖానలో 70ఏళ్ల వృద్ధుడికి అరుదైన గుండె శస్త్రచికిత్స నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. అత్యంత ఖరీదైన 'లెఫ్ట్ వెంట్రిక్యులర్ అసిస్ట్ డివైస్'(ఎల్-వ్యాడ్) ను అమెరికా నుంచి తెప్పించి, రోగి గుండెకు అమర్చినట్లు వైద్యులు తెలిపారు. బుధవారం దవాఖానలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్డియాలజి విభాగం అధిపతి డా.వి.సూర్యప్రకాష్, చీఫ్ కార్డియాక్ సర్జన్ డా. కె.వెంకట్‌రెడ్డిలు కేసు వివరాలను వెల్లడించారు. నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త హసన్(70) హైరిస్క్ హృద్రోగి. గుండె సమస్యలతో పాటు కిడ్నీ, తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నాడు. గుండెలోని ట్రిపుల్ వెస్సెల్స్ బ్లాక్ అవడంతో 1995లో హసన్ జర్మనీలో బైపాస్ సర్జరీ చేయించుకున్నాడు. మూసుకుపోయిన సర్జికల్ బ్లాక్స్‌కు జర్మనీ లోనే పలు మార్లు స్టంట్‌లు వేయించుకున్నాడు. 2015లో గుండెపోటు రావడంతో నగరంలోని హైదర్‌గూడ అపోలో దవాఖానలో మరోసారి స్టంట్ వేయించు కున్నాడు. ఇటీవల గుండె పూర్తిగా విఫలమవడంతో చికిత్స కోసం రోగి దేశ, విదేశాల్లోన్ని దవాఖానలను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో మరోసారి అపోలో వైద్యులను సంప్రదించారు. వైద్యులు రోగికి వైద్యపరీక్షలు నిర్వహించగా మధుమేహం, కిడ్నీ తదితర దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతుండడంతో పాటు వయసు మీరడంతో గుండె మార్పిడి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. ఇతర సాధ్యసాధ్యాలు పరిశీలించగా గుండెకు కృత్రిమ పంపింగ్ మోటర్ వంటి 'ఎల్-వ్యాడ్ హార్ట్ మేట్ 3' విధానాన్ని అనుసరించి చేసే చికిత్స ఒక్కటే శరణ్యమని నిర్ణయించారు. ఇందుకోసం రూ.17లక్షల విలువైన 'ఎల్-వ్యాడ్' పరికరాన్ని అమెరికా నుంచి తెప్పించారు. ఈ పరికరం గుండెకు ఎడమవైపు అమర్చడం వల్ల ఇది నీళ్ళ మోటరు మాదిరిగా రక్తాన్ని పంపింగ్ చేసి, శుద్ధి చేస్తుందని వైద్యులు వివరించారు. అయస్కాంత క్షేత్రం ఆధారంగా పని చేసే ఈ పరికరానికి బ్యాటరీ ద్వారా అవసరమైన విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ బ్యాటరీ బ్యాకప్ బాక్స్ రోగి మెడలో ల్యాప్‌టాప్ మాదిరిగా ఎప్పుడు వెంట ఉంటుందన్నారు. 12గంటల పాటు ఈ శస్త్రచికిత్స నిర్వహించడం జరిగిందని వైద్యులు వివరించారు.

నూతన సంవత్సరం కానుకగా ప్రాణభిక్ష పెట్టారు: హసన్

నేను ఒక వ్యాపారిని. పలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధప డుతున్నాను. గతంలో జపాన్‌లో గుండె ఆపరేషన్‌లు చేయించుకున్నా. అయినప్పటికీ గుండెజబ్బు నన్ను వదల్లేదు. వయస్సు మీదపడడంతో మందులు పని చేయడంలేదు. గుండెమార్పిడి కుదరదన్నారు. రోజులు లెక్కపెడుతూ బతుకు వెల్లదీశాను. కాని హైదరాబాద్ వైద్యులపై నాకు నమ్మకం ఉండె. ఆ నమ్మకంతోనే అపోలో వైద్యులను సంప్రదించా. మొత్తానికి వారు నాకు నూతన సంవత్సరం కానుకగా నా ప్రాణాలను నిలబెట్టారు. ఐ రియలీ అప్రిషియేట్ ది హైదరాబాదీ డాక్టర్స్ అండ్ స్పెషలీ అపోలో డాక్టర్స్. నగరానికి చెందిన కొందరు పౌరులు వైద్యం కోసం ఇతర రాష్ట్రా లు, విదేశాలకు వెళ్తుంటారు. కాని అది చాలా తప్పని నా అభిప్రాయం. ఎందుకంటే నగరంలో నిష్ణాతులైన డాక్టర్స్‌తో పాటు కొత్తపుంతలు తొక్కుతున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్వయించుకుంటూ హైదరాబాద్ వైద్యులు రోగులకు చికిత్స అందిస్తున్నారు. అందుకే డోంట్ గో అదర్ స్టేట్స్ అండ్ అబ్రాడ్స్. దిస్ ఈజ్ మై బెస్ట్ సజేషన్ టు సిటిజన్స్.

స్వచ్ఛ చార్మినార్‌కు ప్రత్యేక ఏర్పాట్లు

- ఎన్‌టీపీసీకి బాధ్యతలు అప్పగింత
- వ్యాపారులకు చెత్తబుట్టలు పంపిణీ

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: దేశంలోనే ప్రముఖ పర్యాటక ప్రాంతమైన చార్మినార్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు జీహెచ్‌ఎంసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా స్థానిక దుకాణదారులు తడి, పొడి వ్యర్థాలను వేరువేరుగా వేసేందుకు ఒక్కొక్కరికి రెండుచొప్పున చెత్తబుట్టలను పంపిణీచేశారు. చార్మినార్‌ను ప్రత్యేక ఐకానిక్ ప్రాంతంగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీకింద స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టడానికి ప్రత్యేక నిధులు మంజూరుచేయడానికి ఎన్‌టీపీసీకి బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఆ నిధులు అందేవరకు వేచి వుండకుండా ముందుగానే చార్మినార్‌తోపాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడానికి అక్కడి వీధి వ్యాపారులతోపాటు దుకాణదారులను జీహెచ్‌ఎంసీ సిబ్బంది చైతన్యపరుస్తున్నారు. ఇందులో భాగంగా వారికి రెండు చొప్పున నీలం రంగు, ఆకుపచ్చ రంగు చెత్త బుట్టలను పంపిణీచేసింది. ముఖ్యంగా పత్తర్‌గట్టి నుంచి శాలిబండ, ముర్గీచౌక్ నుంచి లాడ్‌బజార్ మార్గంలో ప్రతి 20నుంచి 30మంది వీధి వ్యాపారులకు ఒక పారిశుధ్య కార్మికుడిని ప్రత్యేకంగా నియమించి రోడ్లపై చెత్త వేయకుండా చూసే బాధ్యతను అప్పగించారు. అంతేకాకుండా డబ్బాల్లోని చెత్తను ప్రతి అరగంటకు ఒకసారి తొలగించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రోడ్లపై చిన్న కాగితం, ప్లాస్టిక్ కవర్ ఉండకుండా నిరంతరం పర్యవేక్షించేందుకు నలుగురు సీనియర్ అధికారులను కూడా నియమించారు. వీటితోపాటు ప్రస్తుతం ఉన్న షీ-టాయిలెట్లు, ఇతర పబ్లిక్ టాయిలెట్లను పరిశుభ్రంగా నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. చార్మినార్‌ను సందర్శించే దేశ, విదేశీ పర్యాటకులనుంచి కూడా స్వచ్ఛ కార్యక్రమాలపై ఫీడ్‌బ్యాక్‌ను స్వీకరిస్తున్నారు. చార్మినార్‌ను సందర్శించే పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

వ్యాయామంతోనే హిమోఫిలియా బ్లీడింగ్‌కు చెక్

నమస్తే తెలంగాణ-సిటీబ్యూరో: శరీరంపై ఏదేని గాయాలైనప్పుడు రక్తం గడ్డకట్టకుండా కారడాన్ని కొన్ని ప్రత్యేక వ్యాయామాలతో అరికట్టవచ్చని ప్రముఖ స్కెలిటల్ బ్లీడింగ్ వైద్యనిపుణురాలు డా.పమెలా నారాయణ్ తెలిపారు. 'హిమోఫిలియా మస్క్యులో స్కెలిటల్ బ్లీడింగ్'(రక్తం గడ్డకట్టకపోవడం)అనే వ్యాధి పై బుధవారం హిమోఫిలియా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ హిమోఫిలియా సొసైటీ, నాలోనార్క్‌డెస్క్ హిమోఫిలియా ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్‌లోని లక్ష్మి దవాఖానలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి డా.పమేలా నారాయణ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణంగా ఎవరైన గాయపడినప్పుడు రక్తస్రవం జరిగి కొంత సేపటి తరువాత ఆగిపోవడం సాధారణమని, అయితే కొందరిలో 'ఫ్యాక్టర్ 8, 9' అనే ద్రవ పదార్థాలు తగిన మోతాదులో లేనందున రక్తం గడ్డకట్టకుండా అలాగే కారడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈ వ్యాధిగ్రస్థుల్లో మోకాళ్లు, కీళ్లు, తుంటి వంటి జాయింట్స్‌లోపలి భాగాల్లో రక్తం చిట్లిపోయి, ఆ భాగాల్లో వాపు వస్తుందన్నారు. ఈ సమస్యనే వైద్యపరిభాషలో 'హిమోఫిలియా మస్క్యులో స్కెలిటల్ బ్లీడింగ్' అంటారని తెలిపారు. చాలా మందికి ఈ వ్యాధిపట్ల అవగాహన లేకపోవడంతో పలు అనారోగ్య సమస్యలకు గురై వ్యాధి ముదిరిన తరువాత ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారన్నారు. ఈ వ్యాధిగ్రస్తులు వారానికి ఒకసారి, నెలలో మూడు, నాలుగు సార్లు ప్రత్యేక వ్యాయామం, చికిత్స తీసుకుని సమస్యను అధిగమించవచ్చన్నారు. వ్యాధితో బాధపడుతూ చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు డా.నారాయణ్ స్కాలర్‌షిప్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు చంద్రశేఖర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



వ్యాధితో బాధపడుతూ చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందచేస్తున్న డా.నారాయణ్

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ



మేషం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబసభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలోజాగ్రత్త అవసరం. మీ శత్రువుల విషయంలో కూడా జాగ్రత్త అవసరం.

వృషభం : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకా యిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజ యం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త వింటారు. మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు.





మిథునం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి. విజయం మీ స్వంత మవుతుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది.

కర్కాటకం : దూరప్రదేశంనుంచిఒకశుభవార్తవింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పైఅధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణంచేసే అవకాశ ముంటుంది. బంధువులనుకలుసుకుంటారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.





సింహం : ఆరోగ్యంవిషయంలో శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధమైన సమస్యలుకానీ, ఎలర్జీబారిన కానీపడే అవకాశముంటుంది మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్అవు తారు. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కన్య : ఈరోజుమీకుఆనందంగా, లాభదాయకంగాఉంటుంది. అను కోని మిత్రులనుకలవటం, వారితో రోజును ఆనందంగా గడపటం చేస్తారు. అలాగే మీ కుటుంబ సభ్యులను కలుసుకుంటారు. ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల నుంచి అనుకోని లాభం వస్తుంది.





తుల: ఈరోజు వృత్తిపరంగా అనుకూలంగాఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగ విషయంలో విదేశీ యానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

వృశ్చికం: ప్రయాణంచేసేఅవకాశంఅధికంగాఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తఅవసరం. ఉదర, ఛాతిసంబంధ అనారోగ్యాల వలన ఇబ్బందిపడే అవకాశముంటుంది. నిద్రలేమి కార ణంగా రోజంతాఏదో తెలియని అసౌకర్యంగాఉంటుంది. మిత్రులతో కలిసి ఆధ్యాత్మికక్షేత్ర దర్శనంచేసే అవకాశముంటుంది.





ధనుస్సు: మీసహోద్యోగులతో, పైఅధికారులతో కొంత సామరస్య పూర్వకంగాప్రవర్తించటం మంచిది. అనుకోని ఆవేశం కారణంగా వారితో గొడవ జరిగే అవకాశముంటుంది. ప్రయాణంలో అనవస రమైన చిక్కుల్లోఇరుక్కునే అవకాశముంటుంది. బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది.

మకరం: వైవాహిక జీవితంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. మీ జీవిత భాగస్వామితో ఉన్న సమస్యలు తొలగి పోతాయి. ఉద్యోగంలోఉన్నతికాని, అనుకూల మార్పు కాని చోటు చేసుకుంటుంది. వ్యాపార వ్యవహారాల్లో అనుకూల ఫలి తాలు ఏర్పడతాయి. భాగస్వామ్య వ్యాపారం ప్రారంభిస్తారు.





కుంభం : వృత్తివిషయంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. పదోన్నతి కొరకు లేదా నూతన ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తున్న వారికి అనుకూల ఫలితాలుఉంటాయి. ఆర్థికస్థితి మెరుగ వుతుంది. చేపట్టిన పనులు పూర్తిచేస్తారు.

మీనం: ఆర్థికంగాకొంతసామాన్యంగాఉంటుంది. మీ ఆలోచనలు, సృజనాత్మకతకు గుర్తిపులభిస్తుంది. మీసంతానంకు సంబంధించి ముఖ్యమైన పనులు పూర్తి చేయగలుగుతారు. మీ జీవిత భాగస్వామి కి వృత్తిలో ప్రమోషను లేదా అనుకూల మార్పు చోటు చేసుకుం టుంది. ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.



సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

The new director of SFIO is ?



Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad

Current Affairs



1) **In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?**
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh
2) **The new Foreign Secretary of India is..?**
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta
3) **Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?**
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player
4) **Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?**
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh
5) **The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?**
a. India b. Australia
c. Norway d. Bhutan
6) **Name the country that has launched the world's largest human genome research project ?**
a. Japan b. China
c. Bhutan d. India
7) **Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?**
a. 30th b. 31st c. 32nd d. 34th
8) **Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?**
a. 59th b. 60th c. 63rd d. 61st
9) **Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?**
a. Israel b. Iran
c. Italy d. India
10) **The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?**
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati
11) **Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?**
a. 70th b. 71st c. 74th d. 78th
12) **Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?**
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo
13) **Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?**
a. Bronze b. Silver
c. Gold d. None
14) **Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?**
a.77th b.78th c.79th d.80th
15) **India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?**
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange
16) **As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?**
a. 2nd b. 3rd c. 4th d. 5th
17) **In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?**
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim
18) **Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?**
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel
19) **The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?**
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla
20) **Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?**
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma
21) **Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?**
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora
22) **Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?**
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



23) **The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?**
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday
24) **According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?**
a. China b. Japan
c. Myanmar d. India
25) **Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?**
a. Samsung b. Micromax
c. Redmi d. None
26) **The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?**
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary
27) **President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?**
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka
28) **The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?**
a. Paris b. Singapore
c. London d. Hongkong
29) **In which country, The world's tallest and longest glass floor bridge has been opened?**
a. Japan b. Bangladesh
c. China d. India
30) **India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?**
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

వ్యవసాయ రంగంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి

★ వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ 2018 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, బాలరాజు, అంజయ్యయాదవ్ తదితరులు

బేగంబజార్: సీఎం కేసీఆర్‌కు అత్యంత ప్రీతిపాత్రమైనది వ్యవసాయ శాఖ అని వ్యవసాయ శాఖా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ 2018 డైరీ, క్యాలెండర్, సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి శ్రీనివాస్‌రెడ్డి టీజీఓ చైర్మన్, ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాములుతో కలిసి 2018 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమష్టి కృషితోనే ఏదైనా సాధ్యమవుతుందని వ్యవసాయ శాఖాధికారులు నిరూపించారన్నారు. అసోసియేషన్ పరంగా ఎటువంటి సమస్యలున్నా చర్చించడానికి ఎల్లవేళలా తాను సిద్ధమన్నారు. విధి నిర్వహణలో ప్రతిఒక్కరూ ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఒడిదుడుకులను అధిగమించి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను రైతులకు అందేలా కృషి చేసిన శాఖ వ్యవసాయశాఖ అని కొనియాడారు. రాబోయే బడ్జెట్‌లో వ్యవసాయ శాఖకు ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టేలా సీఎం కేసీఆర్‌తో చర్చించేందుకు కృషి చేస్తానన్నారు. రైతు కన్నీరును తుడించేందుకు సీఎం కేసీఆర్ కంకణబద్ధులై ఉన్నారని, 24 గంటల ఉచిత కరెంట్, ఎకరాకు రూ. 4వేలు అందించడం, లక్షా50వేల కోట్లతో ప్రాజెక్టులు రూపొందించడం కేవలం రైతు సంక్షేమం కోసమేనన్నారు. టీజీవో చైర్మన్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గత పాలకుల హయాంలో వ్యవసాయ శాఖ నిర్లక్ష్యానికి గురైందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రైతాంగ సమస్యలను, రైతే రాజు అన్న ధోరణిలో ప్రభుత్వం ముందుకు నడుస్తున్నదన్నారు. సంఘం గౌరవ చైర్మన్ అచ్చంపేట ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ వ్యవసాయ శాఖలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ పక్షాన నిరంతరం కృషి చేస్తామన్నారు. అనంతరం కవి, గాయకుడు గోరెటి వెంకన్న పాడిన పాటలకు సభాప్రాంగణంతో కరతాళ ధ్వనులతో మార్మోగింది. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధ్యక్షుడు బాపురెడ్డి, వ్యవసాయ శాఖ ఏడీలు విజయకుమార్, నారీమణి, జేడీ బాలు, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాములు, అధ్యక్షుడు జయంత్‌ఘోష్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, అసోసియేటెడ్ అధ్యక్షులు ఉన్నారు.

‘కస్తూర్బా’లో జూనియర్ కళాశాలలు

★ బాలికా విద్య ప్రోత్సాహానికి సర్కారు నిర్ణయం
★ పది తరువాత చదువుకు దూరమవుతున్న విద్యార్థులు
★ ప్రభుత్వ సర్వేలో వెలుగుచూసిన వైనం
★ రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదన
★ జూనియర్ కళాశాలల ఏర్పాటుకు కసరత్తు
★ జిల్లాలో 18 పాఠశాలల్లో 705మంది పదోతరగతి విద్యార్థులు



మొయినాబాద్: కస్తూర్బాలో ఇంటర్ విద్యను ప్రవేశపెడితే మేలు జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం నియమించిన మంత్రి వర్గ మండలి సలహా బోర్డు ఉప సంఘం చేసిన ప్రతిపాదన పేద విద్యార్థుల్లో ఆశలను చిగురింపజేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కొన్నేళ్ల క్రితమే ఈ పాఠశాలను ఇంటర్ వరకు పొడిగించాలని నిర్ణయించింది. దేశంలో బాలికల విద్యను సంరక్షించాలనే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఆరేళ్ల క్రితం మండలానికి ఒకటి చొప్పున కస్తూర్బాగాంధీ విద్యాలయాలను ఏర్పాటు చేసింది. ఆర్థికంగా వెనుకబడిన వారు, తల్లిదండ్రులులేని, నిరుపేద విద్యార్థులు, వివిధ సమస్యల కారణంగా చదువు కొనసాగించలేనివారికి వీటిలో ప్రవేశం కల్పించారు. ఆరు నుంచి పది వరకు తరగతులు కొనసాగుతున్నాయి. ఒక్కో పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించడంతోపాటు ఉచిత భోజన వసతి, పుస్తకాలు, స్కూల్ యూనిఫాం తదితర సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోంది. తాజాగా కాస్మెటిక్ చార్జీల స్థానంలో రూ.300 విలువైన కిట్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కేవలం విద్యను అభ్యసించడమే కాకుండా వృత్తి విద్యలో శిక్షణనిస్తున్నారు. ప్రస్తుతం అన్ని చోట్ల పాఠశాల భవనాల నిర్మాణం చేశారు. ప్రతి ఏటా పదో తరగతి వార్షిక ఫలితాల్లోనూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. చదువుతోపాటు ఆటపాటల్లోనూ ప్రతిభ కనబరుస్తున్నారు. క్రీడలు, సాంస్కృతిక, ఇతర పోటీల్లోనూ రాణిస్తూ బహుమతులు అందుకుంటున్నారు. జిల్లాలో మొత్తం 20 పాఠశాలలు ఉండగా అందులో 18 పాఠశాలల్లో 10 తరగతి వరకు ఉంది. 18 పాఠశాలల్లో 705 మంది విద్యార్థులు 10వ తరగతి చదువుతున్నారు. ఈ విద్యార్థుల చదువులు ఇంతటితో ఆగకుండా వారికి ఇంటర్ విద్యను అందించడానికి అదే పాఠశాలల ఆవరణల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సర్వేతో దిద్దుబాటుకు చర్యలు

ఇటీవల ప్రభుత్వం ప్రాథమిక విద్యను అభ్యసించేవారు ఎంతమంది ఉన్నారు.. ఇంటర్మీడియట్ ఎంతమంది చదువుతున్నారు..అనే అంశంపై సర్వే చేయించగా ఇందులో ఆశ్చర్యకరమైన అంశాలు వెలుగు చూశాయి. చాలామంది బాలికలు పదో తరగతి పూర్తయిన తరువాత ఇంటర్‌లో చేరడం లేదనే విషయాన్ని గ్రహించారు. అందులో గ్రామీణ ప్రాంత బాలికలు ఎక్కువ శాతం మంది ఇలా చదువును అర్ధంతరంగా నిలిపివేస్తున్నారు. దీంతో ప్రభుత్వం దిద్దుబాటుకు చర్యలు చేపట్టింది. బాలికలు కూడా ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించేందుకు పలు నిర్ణయాలు తీసుకుంది. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో ఉన్న బాలికలు కూడా చదువును కొనసాగించాలనే సంకల్పంతో వారికి అందుబాటులోనే కళాశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీంతో జిల్లాలో ప్రస్తుతం నడుస్తున్న కస్తూర్బా పాఠశాలల్లోనే జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని భావిస్తోంది.

ఇంటర్‌తో మేలు...

కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ వరకు చదివే అవకాశం లేకపోవడంతో పదో తరగతి వరకు చదివిన బాలికలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ పాఠశాలల నుంచి యేటా పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో కొందరు స్థానికంగా ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో చేరుతున్నారు. ఇతర అవకాశాలు వెతుక్కోలేని వారు ఇంటర్ విద్యకు దూరమవుతున్నారు. ఉన్నత చదువులు చదవించే స్థోమత లేని వారు తమ పిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకోవాలనుకునే వారి ఆశలు అడియాశలుగా మిగిలిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇంటర్ విద్యను అందుబాటులోకి తీసుకొస్తే అనేక మందికి మేలు జరుగుతుంది. మంత్రి మండలి ఉప సంఘం నిర్ణయం అమలులోనికి వస్తే వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్య అందుబాటులోనికి వచ్చే అవకాశం ఉంది.

జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు
– ఎన్.అరుణ్, సెక్టోరల్ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖ

ప్రభుత్వం కస్తూర్బా పాఠశాలల్లో కళాశాలలను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలను ఎంపిక చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడాది నుంచి కస్తూర్బా పాఠశాలల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయనున్నారు. దీని వల్ల పదో తరగతి కాగానే చదువు మానేసే విద్యార్థుల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. ఈ పాఠశాలల విద్యార్థులంతా పేదవారు. వీరు ఉన్నత విద్య అభ్యసించడానికి మార్గం ఏర్పడుతుంది.

ఉన్నత విద్య అభ్యసించవచ్చనే ధైర్యం వచ్చింది
– శిల్ప 10వ తరగతి, కస్తూర్బా పాఠశాల నజీబ్‌నగర్



ప్రభుత్వం పాఠశాల ఆవరణలోనే జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తే ఉన్నత చదువులు చదువుతామనే ధైర్యం వచ్చింది. నాకు అమ్మా, నాన్న లేరు. సన్నిహిత హోంలో ఉంటూ ఇక్కడ చదువుకుంటున్నాను. 10వ తరగతి అయిపోయిన తరువాత నా చదువు ఆగిపోతుందని భయపడ్డాను. ప్రభుత్వం జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తుందని వినగానే చాలా సంతోషపడ్డాను.

జీవితంలో స్థిరపడుతాననే నమ్మకం ఏర్పడింది
– సత్య, 10వ తరగతి, కస్తూర్బా పాఠశాల నజీబ్‌నగర్



జూనియర్ కళాశాల ఏర్పాటుతో ఉన్నత విద్య చదువుకునే అవకాశం ఉంది. నాకు అమ్మా, నాన్న లేరు. దివ్య దిశ హోంలో ఉంటూ ఇక్కడ చదువుకుంటున్నాను. ప్రభుత్వం ఇలాంటి అవకాశాలు కల్పించడంతో చాలా ఆనందంగా ఉంది. వితంలో స్థిరపడుతాననే నమ్మకం ఏర్పడుతుంది.

అనాథలకు ప్రభుత్వం అండ
– శిరీష, 10వ తరగతి, కస్తూర్బా పాఠశాల నజీబ్‌నగర్



అమ్మా, నాన్న లేని అనాథలకు ప్రభుత్వం విద్యాపరంగా అండగా ఉండటం సంతోషంగా ఉంది. నాకు అమ్మ లేదు. నాన్న మాత్రమే ఉన్నాడు. నేను హయాత్‌నగర్‌లో ఉంటాను. నాన్న లేబర్ పని చేస్తారు. 10వ తరగతి అయిపోయిన తరువాత చదువు మధ్యలోనే ఆగిపోతుందనే భయం ఉండేది. కాని ప్రభుత్వం జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడానికి ఆలోచన చేయడంతో ఇంకా చదువుతాననే ధైర్యం ఏర్పడింది. మా నాన్నకు భారం ఉండదని అనుకుంటున్నా.